ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
ఆదివారం 1 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 245 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## చెన్నై జలదిగ్బంధం



# రైతులు ఉచ్చులో పడొద్దు

- -బీఆర్ఎస్ నాయకుల మాయమాటలను నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దు
- -గిరిజనులను అడ్డం పెట్టుకొని లగచర్లలో మంటలు రేపారు
- -గతంలో భూసేకరణ చేయకుండానే ప్రాజెక్టులు కట్టారా?
- -ఎవరు అడ్డొచ్చినా కొడంగల్‌కు పరిశ్రమలు తీసుకొస్తా
- -25 వేల ఉద్యోగాలిచ్చి.. అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా
- -దేశంలో పది నెలల్లోపే 21 వేల కోట్ల రుణమాఫీ ఘనత మాదే
- -సంక్షేమ పథకాల కోసం అప్పులు తేలేదు.. భూములు అమ్మలేదు
- -అప్పుడు వరి వేస్తే ఉరే అన్నారు.. ఇప్పుడు బోనస్ ఇస్తున్నాం
- -పాలమూరుకు ఏటా రూ.20 వేల కోట్లు కేటాయిస్తాం
- -కేసీఆర్ ఎవరినీ కలవలే.. రేవంతన్నా అంటే పలుకుతున్నా
- -రైతు సదస్సు ముగింపు సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- -నాలుగో విడత రూ.2747 కోట్ల రుణమాఫీ

**మహబూబ్‌నగర్, నవంబరు 30 (అక్షరం న్యూస్):**
రైతులు బీఆర్ఎస్ పన్నిన ఉచ్చులో పడొద్దని, ఆ పార్టీ నేతలు చెప్పే మాయమాటలు నమ్మి కేసుల పాలు కావొద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. భూసేకరణ చేయకుండా పరిశ్రమల ఏర్పాటు ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. చరిత్రలో ఎక్కడా భూసేకరణ చేయనట్లుగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని విమర్శించారు. వారి హయాంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌కు భూసేకరణ చేయలేదా? అని నిలదీశారు. ఆ సమయంలో తాము కూడా ఇలాగే దాడులు చేసేలా ప్రజలను రెచ్చగొడితే ప్రాజెక్టులు కట్టేవారా? అని మండిపడ్డారు. అధికారంలోకి





## తెలంగాణపైనా ఫెంగల్
# తుఫాన్ ఎఫెక్ట్..



**హైదరాబాద్ (అక్షరం న్యూస్) :**
తమిళనాడును వణికిస్తున్న ఫెంగల్ తుఫాను తెలంగాణ రాష్ట్రం పైనా ప్రభావం చూపనుంది. ఇప్పటికే పొరుగు రాష్ట్రం ఏపీలోని చాలా ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో కూడా ఫెంగల్ తుఫాన్ ఎఫెక్ట్‌తో వర్షాలు కురవనున్నాయి. ఈ తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడనున్నాయి. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతోంది. ఆది, సోమ వారాల్లో కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. ఫెంగల్ ఎఫెక్టుతో రాష్ట్రంలో రానున్న మూడు రోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు- వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

**పెరుగుతున్న చలి తీవ్రత..**
అదే సమయంలో రాష్ట్రంలో చలి తీవ్రత కూడా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని రోజులుగా తెలంగాణలో ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి. చలి పంజా దాటికి ప్రజలు అనారోగ్య భారిన పడి ఆసుపత్రుల్లో చేరుతున్నారు.

# త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్

## హైడ్రా కమిషనర్ రంగనాథ్.

**హైదరాబాద్ (అక్షరం న్యూస్) :**
ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే ఎవరిని ఉపేక్షించేదని లేదని రంగనాథ్ తేల్చి చెప్పారు. బేగంపేటలోని ఓ హోటల్?లో





## తెలంగాణలో పెట్టుబడులు, సహకారం కోసం
# 117 ఒప్పందాలు

## టీ కన్సల్ట్ కృషిని ప్రశంసించిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్ (అక్షరం న్యూస్) :**
ఆవిష్కరణలను ప్రోత్సహించేలా వివిధ దేశాల నుంచి తెలంగాణకు పెట్టుబడులు వస్తున్నాయని, అందులో టీ కన్సల్ట్ కీలక పాత్ర పోషిస్తుందని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. టీ హబ్‌లో రెండు రోజుల పాటు నిర్వహించే టీ కన్సల్ట్ కొలాబరేషన్ కాన్‌క్లేవ్ 2024ను



## ఏడాదిలోనే ఆలయాల్లో సౌకర్యాలు
# మెరుగుపరిచాం

## దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్ (అక్షరం న్యూస్) :**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ఆలయాల్లో సామాన్య భక్తులకు సౌకర్యాలు మరింత మెరుగుపరిచామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన అనేక పనుల్ని పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ

## అమెరికా అదానీని క్రిమినల్ అన్నా మోదీ
# ఆయన్నే సమర్థిస్తున్నారు

## విద్వేషం, విభజనకు బీజేపీ ఆజ్యం: రాహుల్

వయనాడ్, నవంబరు 30: దేశంలో విద్వేషాలు, విభజనకు బీజేపీ ఆజ్యం పోస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. పారిశ్రామికవేత్త అదానీకి ప్రధాని మోదీ అండగా ఉన్నారని ధ్వజమెత్తారు. ఇటీవల లోక్‌సభకు ఎన్నికైన వయనాడ్ ఎంపీ, తన చెల్లెలు ప్రియాంకతో కలిసి శనివారం వయనాడ్‌లో జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. 'లోక్‌సభలో ఓ రాజకీయ సిద్ధాంతంపై మేం





## అమెరికాలో కాల్పులు..
# తెలంగాణ విద్యార్థి మృతి

షాపింగ్ మాల్లో పార్ట్ టైమ్ జాబ్ చేస్తుండగా దొంగతనానికి వచ్చిన దుండగులు కాల్పులు

## జీవో 317 పరిష్కారానికి కొత్త
# మార్గదర్శకాలు..

## సీఎస్ శాంతి కుమారి



**హైదరాబాద్ (అక్షరం న్యూస్) :**
తెలంగాణలో ఉద్యోగుల బదిలీలకు (జీవో 317కు) సంబంధించిన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సుల మేరకు%శా% సీఎస్ శాంతి కుమారి జీఓ ఎంఎస్ నెం.243, 244, 245 మార్గదర్శకాలను జారీ చేశారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని విస్మరిస్తే సహించం..

**ప్రభుత్వ పాఠశాలల్లో అర్ధాఆకలి తో విద్యార్థులు...**
**ఇంకెంతకాలం ఈ పురుగుల అన్నం....**
**ఫుడ్ పాయిజన్ ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి...**
**ఏఐఎస్ఎఫ్ -ఎస్ఎఫ్ఐ -పిడిఎస్ యు- పిడిఎస్ యు**




**ఖమ్మం /తల్లాడ నవంబర్ 30( అక్షరంన్యూస్)**
ప్రభుత్వ విద్య రంగాన్ని విస్మరిస్తే సహించేది లేదని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి వెంకటేష్ పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి మస్తాన్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక ఖమ్మం నగరంలోని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త బంద్ లోభాగంగా జిల్లా వ్యాప్తంగా బంద్ సంపూర్ణం అనంతరం ప్రెవిలియన్ గ్రౌండ్ నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వ విద్య పట్ల దొంద వైఖరిన ప్రదర్శిస్తుందన్నారు.విద్యాశాఖ మంత్రి నీ కేటాయించకుండా విద్యారంగంపై సమీక్షా నిర్వహించకుండా ప్రభుత్వ విద్య ఎలా బలోపేతం అవుతుందని వారు ప్రశ్నించారు విద్యరంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలుసంక్షేమ గురుకులాలు మధ్యాహ్న భోజనం లో నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తో అస్వస్థకు గురై కొంతమంది విద్యార్థులు మరణిస్తున్నప్పటి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి చలనం లేదన్నారు. ఇంకెంతకాలం పురుగులను నీలచారు. అంటూ విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా రోడ్లకి ఆందోళన బాట పడుతున్న ప్రభుత్వానికి కనికరం లేదా అని ప్రశ్నించారు.వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి అన్నారు లేనియెడల వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రసాద్, నాగరాజు, బాలాజీ, గోపి, లక్ష్మణ్, యశ్వంత్, సాదిక్, సందీప్, వెంకటేష్,రాజు, సంగీత్, మనోజ్, త్రినాద్, భాను, కిరణ్, అభి సతీష్, సాగర్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మాలోత్ వాల్యా నాయక్‌కు ఘన నివాళి



**ఖమ్మం/ వైరా నవంబర్ 30 (అక్షరంన్యూస్)**
కొత్తగూడెం నియోజకవర్గం లోని కారుకొండరామవరం గ్రామం లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సోదరుడు మాలోత్ వాల్యా నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం ఆ గ్రామంలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా జర్నలిస్టు ప్రతినిధులు ఎక్కిరాల శ్రీనివాసరావు, ఏపూరి రాజారావు,దాసరి శ్రీనివాసరావు,అక్కిశెట్టి రవితేజ,ప్రభాకర్ . తదితరులు పాల్గొన్నారు.

**ఘన నివాళులర్పించిన..జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదావత్ సైదులు నాయక్**



కొత్తగూడెం నియోజకవర్గం కారుకొండ రామవరం గ్రామంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నయ్య మాలోత్ వాల్యా నాయక్ ఇటీవల మృతి చెందారు. శనివారం దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదావత్ సైదులు నాయక్ హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆయన వెంట గుగులోతు సంతు, గుగులోతు మంగ్యా, భూక్యా కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి

## పోలీస్ స్టేషన్లను సందర్శించిన ఏసీపీ తిరుమల్



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 30(అక్షరం న్యూస్):**
శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఖాజీపేట్ ఏసీపీ తిరుమల్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ముల్కనూర్, వంగర పోలీస్ స్టేషన్లను ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ తో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఎస్సైలు సాయిబాబు, దివ్య పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం ఏసీపీ పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసి పోలీస్ సిబ్బంది పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలను ఆరా తీశారు. పెండింగ్ కేసులు, రౌడీ షీటర్ల వివరాలు, కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు, బ్లూ కోట్ విధులు, పెట్రో కార్ విధులు,రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యల గూర్చి ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లలో నిర్వహిస్తున్న పలు రికార్డులను పరిశీలించారు. ఫిర్యాదు దారులతో పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యల పరిష్కారానికి ప్రజల్లో నమ్మకం కలిగించాలన్నారు. నిజాయితీతో పనిచేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఏసీపీ తిరుమల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఇందులో ఏఎస్ఐలు సంపత్, ప్రకాష్, పోలీస్ సిబ్బంది నాగేశ్వరరావు, రాజిరెడ్డి, శంకర్, వెంకన్న, మోహన్ బాబు, శోభన్ బాబు, శివరాజ్, రమేష్, రాజు, సురేష్ తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి**
**రైతు పండుగ సంబురాల్లో పాల్గొన్నా కాంగ్రెస్ నాయకులు**



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -30(అక్షరం న్యూస్ )**
నిత్యం రైతుల కోసం పనిచేసే రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని,సాగు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి అన్నారు రైతు పండుగ కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్లో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించగా వీడియో కాన్ఫరెన్స్ లో ముస్తాబాద్ మండల పరిధిలోని బంధన్ కల్ రైతు వేదిక నుంచి ముస్తాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు. ప్యాక్స్ చేర్మెన్ లు మార్కెట్ కమిటీ చేర్మెన్ రైతులు. అధికారులు హాజరైయారు . ఈ సందర్భంగా వారు సీఎం ప్రసంగాన్ని వీక్షించారు. వ్యవసాయం సంక్షేమానికి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం వివరించారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి బంధనకల్ రైతు వేదిక లో పాత్రికేయుల తో మాట్లాడుతూ . కాంగ్రెస్ ప్రభ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయాన్ని పండుగలా చేసుకునేలా అనేక చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు ఏక కాలంలో రైతుల రుణాన్ని మాఫీ చేసి చరిత్ర సృష్టించిందని గుర్తు చేశారు సన్న రకం దాన్యం సాగుచేసిన రైతులకు అదనంగా 500 రూపాయలు క్వింటాలుకు అందజేస్తుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ రైతు ప్రజాయోజనాలే ముఖ్య ద్యేయంగా పెట్టుకొని ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని రకాలుగా అండగా నిలబడేందుకు అనేక రకాల చర్యలు చేపడుతూ వస్తుందని అన్నారు.వచ్చే సంక్రాంతి నుంచి రైతులకు రైతు భరోసా అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని రైతాంగ సంక్షేమ ద్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు రైతుల కోసం ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పలాలపట్ల రైతులు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారాని,రైతు పండుగ ఘనంగా జరపడానికి రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు అని తెలిపారు

ఈ సంబరాల్లో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి జిల్లా నాయకులు కొండం రాజిరెడ్డి ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు మాజీ ఎంపిటిసి గుండెల శ్రీనివాస్ మాజీ సర్పంచ్ కలకొండ కిషన్ రావు తుపాకుల శ్రీనివాస్ గ్రామాధ్యక్షుడు డైరెక్టర్లు శ్రీకాంత్ ,నర్సయ్య నాయకులు మహేందర్ వ్యవసాయఅధికారులు, రైతులు, రైతు సంఘం నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల బాట కార్యక్రమానికి బయలుదేరిన మాజీ మంత్రి

## మార్గమధ్యంలో అరెస్ట్ చేసి కరీంనగర్ శ్రీపురం కాలనీ నివాసంలో నిర్బంధించిన పోలీసులు



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 30 అక్షరం న్యూస్**
చొప్పదండి మల్లాపూర్ అల్లీపూర్ ధర్మపురి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యపై కరీంనగర్ నుండి చొప్పదండి వైపు వేలుతున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను అరెస్ట్ చేసి కరీంనగర్ శ్రీపురం కాలనీ లో వారి ఇంట్లో నిర్బంధించిన పోలీసులు కరీంనగర్ లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇంటి చుట్టూ మోహరించారు పోలీసులు ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలల యొక్క భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మార్చిందని అన్నారు 11 నెలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో దాదాపు 50 మంది విద్యార్థులు వివిధ కారణాలతో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన గురుకుల పాఠశాలలో శైలజ అనే విద్యార్థిని కలుషిత ఆహారం తిని 21 రోజులు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని గుర్తు చేశారు కేసిఆర్ నాయకత్వంలో గురుకుల పాఠశాల నిర్వహణ లో పేద వర్గాలైన ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల్లో ఉన్న పేద విద్యార్థుల కోసం 11 వందల గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి అన్ని వర్గాలకు నాణ్యమైన విద్యను అందించాలని ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాల వ్యవస్థను చిన్న భిన్నం చేయడానికి కంకణం కట్టుకుందని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మాట్లాడుతూ ఈ గురుకుల పాఠశాల వ్యవస్థ తల్లిదండ్రులు పిల్లల మధ్య ప్రేమానురాగాలు కొరబడుతున్నాయని తప్పుడు ప్రచారం చేసిండని గతంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక విద్యార్థి పైన లక్ష ఇరవై వేల రూపాయలు ఖర్చు చేసి అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం జరిగిందని గుర్తు చేశారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గురుకుల పాఠశాలల యొక్క వ్యవస్థ ప్రశ్నార్థకంగా మారాయని గురుకులాల్లో నాణ్యమైన భోజనం.విద్య అందకా విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఈ పురుగులు అన్నం తినలేమని ప్రశ్నిస్తున్న పరిస్థితి వచ్చిందని 10 సంవత్సరాల కేసిఆర్ పాలనలో విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఒక్క పిర్యాదు అయినా వచ్చిందని ఒక్క విద్యార్థి మరణించిన సంఘటన ఉందా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ ముఖ్య కొప్పుల ఈశ్వర్ ప్రశ్నించారు 11 నెలలోనే విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటుంది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆవేదన వ్యక్తం చేశారు ఈ గురుకుల వ్యవస్థని నిర్వీర్యం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు మీరు తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాల వల్ల పేద వర్గాల పిల్లలపైన ప్రభావం పడుతుందని హెచ్చరించారు రాజకీయ కోసం కాదు పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచించి వాళ్లకు బడ్జెట్ ను త్వరగా విడుదల చేసి డైట్ చార్జీలను పెంచి ఫుడ్ నియమాలను సవరించి ఉన్నతాధికారులతో కమిటీ వేసి నివేదికను తెప్పించుకొని సరిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు గురుకుల పాఠశాలల్లో అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని కాబట్టి నేడు బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కేటిఆర్ ఆదేశాల మేరకు గురుకుల బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంలో రుక్మాపూర్ చొప్పదండి మల్లాపూర్ అల్లీపూర్ ధర్మపురి మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించడానికి వెలుగుతున్న మార్గ మధ్యలో పోలీసులు బలవంతంగా అరెస్టు చేసారని అరెస్టు కు కారణాలు అడిగితే సమాధానం చెప్పకుండా హౌస్ అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి చాలామంది విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుకుంటుందని వారి భవిష్యత్తు అంధకారం అవుతుందని కొప్పుల ఈశ్వర్ హెచ్చరించారు

# విద్యుత్ కార్మికుల సమస్యలపై అధికారులు సహాయక సహకారాలు అందించాలి

## కెటిపియస్ 7వ దశ చీఫ్ ఇంజనీర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన: చారుగుండ్ల

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ నవంబర్.30/ అక్షరం న్యూస్**
కేటీపీఎస్ ఏడవ దశ కార్మికుల, ఉద్యోగుల మరియు ఆర్టిజన్స్ యొక్క సమస్యల పరిష్కారం కొరకు అధికారుల వద్దకు రీజినల్ కార్యవర్గ సభ్యులు వచ్చిన ఎడల సమస్యల పరిష్కారం కొరకు తగు సహాయ ,సహకారాలు అందించాలని టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ కోరారు. కెటిపియస్ 7వ దశ చీఫ్ ఇంజనీర్ పాలకుర్తి వెంకటేశ్వరరావు ను కార్మిక నేతలఅధ్యక్షతన మర్యాద పూర్వకంగా కలిసిన కలిసి టీఆర్.వీకే.ఎస్ 7వ దశ రీజినల్ అధ్యక్షునిగా ఎన్నికైనా దంచనాల రాంబాబు ని పరిచయం చేయడం జరిగినది. ఈ పరిచయ కార్యక్రమం అనంతరం చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ కేటీపీఎస్ 7వ దశ యాజమాన్యం ఎల్లవేళలా కార్మికుల, ఉద్యోగుల మరియు ఆర్టిజన్ సమస్యల పరిష్కారం కొరకు ప్రయత్నం చేస్తోందని , ఉద్యోగులు కూడా సంస్థ అభివృద్ధి కొరకు నిరంతరం కష్టపడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెన్కో ఉపాధ్యక్షులు ధర్మపురి నాగేశ్వరరావు ,జెన్కో అసిస్టెంట్ సెక్రటరీస్ ఎం.డి. అమీన్, బొల్లి వెంకటరమణ, కెటిపియస్ 7వ దశ రీజనల్ కార్యదర్శి ముత్యాల రాంబాబు, రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాలువ రవికుమార్ యాదవ్, రీజినల్ వైస్ ప్రెసిడెంట్స్ రవీందర్, మేరెడ్డి వేమారెడ్డి , రీజినల్ కోశాధికారి అచ్చ కోటిలింగం, రీజనల్ నాయకులు ఖదీర్,దుంపటి శ్రీను, బ్రాంచ్ నాయకులు సంజీవ్, అర్జున్, శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న, ఆర్టిజన్ నాయకులు అనిగంటి కృష్ణ, అవినాష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు శరీరానికి.. ఆరోగ్యానికి మానసికానికి ఎంతో మంచిది

**గెలుపొందిన టీం సభ్యులందరికీ**
**విద్యార్థులకు ఒలంపియాడ్కప్స్ , మెడల్స్ ,**
**సర్టిఫికెట్లు అందజేసిన..జిల్లా విద్యాధికారి సోమశేఖర్ శర్మ**

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 30 (అక్షరంన్యూస్)**

సర్దార్ పటేల్ స్టేడియంలో ఘనంగా నారాయణ ఖమ్మం విద్యా సంస్థల జిల్లాస్థాయి నారాయణ ప్రిమియర్ లీగ్ ను ఏ జి మ్ ఎస్.రాంఖి అధ్యక్షతన జరిగింది.ముఖ్యఅతిథిగా ఖమ్మం డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సోమశేఖర్ శర్మ , డిస్టిక్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ సునీల్ కుమార్ , మండల విద్యాధికారి కె.వి.శైలజ లక్ష్మి లుఖమ్మం నగరంలో స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం నందు నారాయణ ఖమ్మం విద్యా సంస్థల నారాయణ ప్రిమియర్ లీగ్ క్రీడోత్సవాలకు ముఖ్యఅతిథిగా ఖమ్మం డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సోమశేఖర్ శర్మ , డిస్టిక్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ సునీల్ కుమార్ , మండల విద్యాధికారి కె.వి.శైలజ లక్ష్మి లు పాల్గొని గెలుపొందిన విద్యార్థి , విద్యార్థులకు ఒలంపియాడ్కప్స్ , మెడల్స్ , సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా వారు విద్యతో పాటు ఆటలలో కూడా ముందుండాలని సూచించారు . క్రీడలు శరీరానికి , ఆరోగ్యానికి , మానసికానికి ఎంతో మంచిదని అన్నారు. అనంతరం గెలుపొందిన టీం సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వచ్చిన ముఖ్య అతిథులను ఏజీఎం ఎస్.రాంఖి , రెజినల్ ఇంచార్జ్ క్రాంతి కుమార్ , కో- ఆర్డినేటర్లు ప్రవీణ్ , వినోదలక్ష్మి , నీలిమ , ప్రిన్సిపల్స్ , అమలోద్భవి , నర్సింహరావు , శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు , పిఈటి రాము , చందు , హరిత , వినయ్ కుమార్ లు కలిసి ఘనంగా శాలవల తో సత్కరించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా భరతనాట్యాలతో చూపరులను పిల్లలు ఆకట్టుకున్నారు. కబడ్డీ , కోకో , క్యారం బోర్డ్స్ , పరుగు పందాలలో పిల్లలు ఎంతో ఉత్సహంగాం పాల్గొన్నారని తెలియజేశారు.
ఈ క్రీడొత్సవాల్లో ఖమ్మం ఒలంపియాడ్ , ఖమ్మం ఈ టెక్నో , పాలవంచ ఈ టెక్నో , సత్తుపల్లి ఈ టెక్నో మద్య జోరుగా పోటీలు జరగాయని అన్నారు




# జార్ఖండ్ గెలుపు మార్గదర్శి.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి కాంగ్రెస్ శ్రేణుల సంబరోత్సాహాల స్వాగతం..



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 30 (అక్షరంన్యూస్)**
జార?ండ్ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్టాన నమ్మకాన్ని నిలబెడుతూ.. అక్కడి ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఇండియా కూటమి ఘన విజయానికి బలమైన పునాదులేసిన వ్యూహ చాణక్యుడు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. జార?ండ్ లో కూటమి ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేశాక.. ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొని.. రాష్ట్రానికి తిరిగి వచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఘన స్వాగతం పలికిన రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణులు.

# హాస్టళ్లను తనిఖీ చేసిన తహసిల్దార్

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 30(అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని బాలికల హాస్టళ్లను తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ శనివారం తనిఖీ చేశారు. వంగరలోని పీవీ రంగారావు బాలికల విద్యాలయం, భీమదేవరపల్లి లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి ప్రిన్సిపల్ అఫ్రిన్ సుల్తానా, స్పెషల్ ఆఫీసర్ జ్యోతి లను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, భోజనం మొదలైన వాటిని తనిఖీ చేశారు. వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. అనంతరం సివిల్ రైట్స్ డే సందర్భంగా మండలంలోని రత్నగిరి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పౌర హక్కుల గురించి వివరించారు.



# హెచ్.ఐ.వి కి వ్యతిరేకంగా పోరాటంలో కలిసి నిలబడదాం

**నేడు ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం**
**జిల్లాలో 2,998 మంది ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వ వైద్యం**
**ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల ప్రవర్తనలో మార్పు తీసుకోని రావడానికి కృషి**
**డి.ఎం.హెచ్.ఓ: డా.భాస్కర్ నాయక్**




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 30/ అక్షరం న్యూస్:**
ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల ప్రవర్తనలో మార్పు తీసుకోని రావటానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కృషి చేస్తోందని డి.ఎం.హెచ్.ఓ డా.భాస్కర్ నాయక్ పేర్కొన్నారు. డిసెంబర్.01 న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డి.ఎం.హెచ్.ఓ మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం అనేది ఎయిడ్స్ సంబంధిత అనారోగ్యంతో ప్రపంచవ్యాప్తంగా మరణించిన 32 మిలియన్ల కంటే ఎక్కువ మంది వ్యక్తులను గౌరవించటానికి , డిసెంబర్ 1 అనుభవాలను పంచుకోవడం, కోల్పోయిన వారిని గుర్తుచేసుకోవడం మరియు హెచ్ఐవికి వ్యతిరేకంగా పోరాటంలో కలిసి నిలబడటం ద్వారా స్వరాలు ఏకం కావాల్సిన రోజును ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం గా డిసెంబర్1 న జరుపుకుంటారని వివరించారు.

**జిల్లాలో ప్రతి నెల కొత్తగా సుమారు 25 హెచ్.ఐ.వి పాజిటివ్ కేసులు నమోదు ...**
జిల్లాలో 2,998 మంది వ్యక్తులు హెచ్ఐవి పాజిటివ్ లుగా ప్రధాన ఆసుపత్రి లో గల ఎ.ఆర్.టి. కేంద్రంలో నమోదు చేయించుకొని ప్రతి నెల క్రమం తప్పకుండ మందులు తీసుకుంటున్నారు. ఇందులో అర్హులైన 1,206 మంది ఎ.ఆర్.టి. ఆసరా పెన్షన్ పొందుతున్నారు. జిల్లాలో ప్రతి నెల కొత్తగా సుమారు 25 హెచ్.ఐ.వి. పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నవి. ఇందులో గర్భిణి స్త్రీలు కూడా ఉన్నారు. జిల్లాలో హై రిస్క్ ప్రవర్తన కలిగిన వ్యక్తులు సుమారు 14,718 మంది ఉన్నారు. ఇందులో ఫిమేల్ సెక్స్ వర్కర్స్ 11,677 ,స్వలింగ సంపర్కులు 2,684 లో , ట్రాన్స్ జెండర్స్ లో 357 మంది ఇప్పటి వరకు నమోదు అయినారు. వీరి కోసం జాగృతి, గాడ్ దేరిసా మహిళా మండలి ,సెక్యూర్ అనే స్వచ్ఛంద సంస్థలు భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లాలో పనిచేస్తూ, వారి ప్రవర్తనలో మార్పు తీసుకోని రావటానికి కృషి చేస్తున్నాయి. వైఆర్. జి . కేర్ లింకు వర్కర్స్ స్కీమ్ కింద గ్రామీణ ప్రాంతలలో హై రిస్క్ ప్రవర్తన కలిగిన వ్యక్తుల కోసం పని చేయటం జరుగుతుంది. జిల్లాలో ఐ.సి.టి.సి. కేంద్రాలు - 6, ఎఫ్ ఐ.సి.టి.సి. కేంద్రాలు - 46, ఎ.ఆర్.టి. కేంద్రాలు -1 లింక్ ఎ.ఆర్.టి. కేంద్రాలు 4, సుఖ వ్యాధి కేంద్రాలు -2 రక్త నిధి కేంద్రాలు -6 హెచ్ఐవి నివారణ నియంత్రణ కొరకు పని చేస్తున్నాయి. ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి అక్టోబర్ జిల్లాలో 87,923 వ్యక్తులకు హెచ్.ఐ.వి నిర్ధారణ కొరకు రక్త పరీక్షలు నిరహించగ 180 (0.2 శాతం) మంది హెచ్.ఐ.వి. పాజిటివ్ లుగా నిర్ధారించటం జరిగింది. ఇందులో గర్భిణి స్త్రీలకు 22,531 హెచ్.ఐ.వి నిర్ధారణ కొరకు రక్త పరీక్షలు నిరహించగ 5 (0.02 శాతం) మంది హెచ్.ఐ.వి. పాజిటివ్ లుగా నిర్ధారించటం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా భాస్కర్ నాయక్ ఒక ప్రకటనలో వివరించారు.

## ఫోటోగ్రఫీ లోమరో అవార్డ్ అందుకున్న అందుకున్న షైక్ మైనుద్దీన్ ...




**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 30 (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లా, తిరుమలయపాలెం మండలం, పాతర్లపాడు క్రాస్ రోడ్, మాలిక్ ఫోటో, వీడియో గ్రాఫి షేక్ మొయినుద్దీన్ప్రపంచ పిక్టోరియల్ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగాఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ జర్నలిజం మరియు మాస్ కమ్యూనికేషన్/ఫోటోగ్రఫీ సహకారంతో ఇండియన్ ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ %ూ% ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా వారి సహకారంతో పిక్టోరియల్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్ లో లేట్ శ్రీ పి.దశరథకుమార్ మెమోరియల్ అవార్డ్ మెడల్,మరియు 2000 నగదు ను అందుకున్నారు.ఆచార్య నాగార్జునయూనివర్సిటీ లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ఛైర్మెన్ శ్రీ ప్రొఫెసర్ కె. రామమోహనరావు అందచేశారు.
ఈ కార్యక్రమాన్ని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంజర్నలిజం %ూ% మాస్ కమ్యూనికేషన్ విభాగం వారు నిర్వహించారు.ప్రతిష్టాత్మక అవార్డ్ అందుకోవడం తో ఫోటోగ్రఫీ మిత్రులు, బంధువులు ఎస్ కె మైనుద్దీన్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా ప్రొఫెసర్ కె. రామమోహనరావు, చైర్మన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ప్రొ.కె.గంగాధరరావువైస్-ఛాన్సలర్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీప్రొ. కె. రత్న శీలా మణి రెక్టార్ ఆచార్య నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## దొరల కొమ్ముకాస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 30**
భారాస నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దురల మెప్పు పొందిందికి ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం విమర్శించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ మీద కాంగ్రెస్ పార్టీ పై భారాస పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అనుచిత వాక్యాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిల్లల మిస్ చార్జీలు పెంచితే దాన్ని కూడా నువ్వు మీ పాత అధికారులతో కుట్ర చేస్తున్నావ్ మాకు తెలవదు అనుకున్నావా నువ్వు కేటీఆర్ కి అమ్ముడు పోయినది నిజం కాదా ప్రశ్నించారు.తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడానికి దొరల చెంత చేరి నువ్వు చేస్తున్న కుట్రలు తెలియవా అని అన్నారు.
నీ కుట్రలు ఇకనైనా ఆపుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రజనీకాంత్, కురవి మండల పార్టీ ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్, కురవి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అవిరే మోహన్ రావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు అంబటి వెంకటనారాయణ, కురవి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు దయ్యాల శ్రీధర్, దయ్యాల మనోజ్, కటకం నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి సాగు తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**నల్గొండ అడవిదేవులపల్లి నవంబర్ 30 అక్షరం టౌన్ న్యూస్:**
మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి రైతులకు సాగు త్రాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (%దీూ=%) అన్నారు అడవిదేవులపల్లి మండలంలో నిర్మాణం జరుగుతున్న దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను శనివారం రోజున అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ను త్వరితగతిన పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే (%దీూ=%) ఆదేశించారు కాంట్రాక్టర్లు పనిని పదేపదే వాయిదా వేయకుండా పనిని త్వరగా పూర్తిచేయాలని అదేవిధంగా వారికి నిధుల కొరత లేకుండా ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి . జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. నల్లగొండ పార్లమెంటు సభ్యులు రఘువీర్ రెడ్డి యొక్క సహకారంతో రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సారథ్యంలో ఇటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని కాంట్రాక్టర్లకు హామీ ఇచ్చారు కార్యక్రమంలో %ణజజ% ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు. మండల పార్టీ అధ్యక్షులు రామావత్ బాలు నాయక్. దశరథ నాయక్. చిట్యాల గ్రామ ప్రజలు. మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు

## లయన్స్ ఆద్వర్యంలో దుప్పట్లు పంపిణీ

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్ 30 :
లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమసమర్పకులు రేవూరి రమణారెడ్డి సౌజన్యంతో క్లబ్ కార్యదర్శి ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోన్ చైర్మన్ కూరెళ్ళ ఉపేందర్ హాజరై మాట్లాడుతూపారిశుద్ధ్య కార్మికుల సేవలు అనిర్వచనీయమైనవని అందుకే చలికాలంలో ఉపయోగపడే బ్లాంకెట్ లను పంపిణీ చేయాలని నిర్ణయించి ముందుకు వచ్చిన రమణారెడ్డి గారిని అభినందించారు. కార్యక్రమంలో కోశాధికారి కోళ్ల రాజు గౌడ్,పూర్వ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, లక్ష్మణ్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు




## విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరం




**కామారెడ్డి జిల్లా/కామారెడ్డి-ఎల్లారెడ్డి/నవంబర్ 30/అక్షరం న్యూస్:**
కామారెడ్డి జి ల్లారాజంపేట మండలం తలమడ్ల ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఆర్ బి ఎస్ కే తాడ్వాయివైద్యసిబ్బందిఆధ్వర్యంలో శ నివారంఉచితకంటి వైద్యశిభిరంనిర్వహిం చారుఇందులో భాగంగా ప్రతి విద్యార్థిని వి ద్యార్థులకుకంటి పరీక్షనునిర్వహించి అవ సరమైన వారికిఅద్దాలను అందజేశారుఈ కార్యక్రమంలో వైద్యులుహరీష్ గౌడ్ ఫార్మా సిస్ట్ దివ్యప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్ గౌడ్ ఉపాధ్యాయులు కవితసునీల్ గంగమోహన్ దుర్గాప్రసాద్ తదితరులు పా ల్గొన్నారు

## కుష్టు వ్యాధిగ్రస్తులను మానవతా దృక్పథంతో చూడాలి

**కుష్టు వ్యాధి నిర్మూలనపై మీడియా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలి జిల్లా కలెక్టర్ : జితేష్ వి పాటిల్**




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.30/ అక్షరం న్యూస్**
కుష్టు వ్యాధిని నిర్మూలన కు ప్రజలకు అవగాహన కార్యక్రమాల అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కుష్టు వ్యాధి నిర్మూలనపై జిల్లా టాస్క్ ఫోర్స్ అధిజరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు వైద్య,అరిగ్య శాఖ అధికారి భాస్కర్ నాయక్ జిల్లాలో కుష్టు వ్యాధి మరియు హెచ్ఐవి పై సమగ్ర వివరణ ఇచ్చారు . అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆశా మరియు ఏఎన్ఎం ఇంటింటికి వెళ్లి సమగ్ర సర్వే నిర్వహించి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని మరియు కుష్టు వ్యాధి నివారణకు కొరకు మీడియా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని, మరియు చిన్న చిన్న ప్రకటనల ద్వారా ప్రజలకు అవగాహన వచ్చేటట్లు తెలియజేయాలని, కుష్టు వ్యాధిగ్రస్తులను చులకనగా చూడకుండా మానవతా దృక్పథంతో చూడాలని కోరారు. అంగవైకల్యంతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులను అవసరమైన వారికి తగు శస్త్ర చికిత్సలు నిర్వహించాలని, సంఘంలో తగు గుర్తింపు ఇవ్వాలని, ఎన్జీవోస్ ద్వారా కుష్టు వ్యాదిగ్రస్తులను తగు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ సిఈఎఫ్, అజ్గర్ హుస్సేన డిపిఆర్వో, లక్ష్మీ నోడల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన. .. పిఆర్టియు వైరా మండల శాఖ

**ఖమ్మం/ వైరా నవంబర్ 30 (అక్షరంన్యూస్)**
తమను రెగ్యులర్ చేయాలని, 010 పద్దు క్రింద జీతాలు చెల్లించాలని కోరుతూ రెండు రోజులుగా నిరసన దీక్ష చేస్తున్న వైరా మండలానికి చెందిన(సిఆర్ పి) రవి, రాంబాబు, (ఐ ఈఆర్ పి) అజిత , సైదమ్మ వారికి సంఘీభావం తెలిపి వారి న్యాయమైన కోరికను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు మహిళా బాధ్యులు నాగబత్తిని.స్వప్న, సరస్వతి రూప , జిల్లా కార్యదర్శులు కారుమంచి దయాకర్ రావు, పాటి.రామచంద్రయ్య , పిఆర్టియు వైరా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెలిశెట్టి నరసింహారావు, వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఇటీవల %×జు౼్రా% గా ఉద్యోగం సాధించిన పిఆర్టియు క్రియాశీలక సభ్యుడు తాళ్లూరి రవి తదితరులు పాల్గొన్నారు.



## చదువుతోనే సామాజిక ప్రగతి సాధ్యం

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి: జి.భానుమతి**




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.30/ అక్షరం న్యూస్:**
ప్రతి ఒక్కరు జీవితంలో ముందుకు సాగి విజయం సాధించాలంటే మెరుగైన విద్యా అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. శనివారం రుద్రంపూర్ గవర్నమెంట్ హై స్కూల్ లో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మాట్లాడుతూ విద్యా ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుందని, చదువుతోనే సామాజిక ప్రగతి సాధ్యపడుతుందని అన్నారు. అసమానతలను విడనాడి అన్ని వర్గాల వారికి విద్యా, ఉద్యోగ, తదితర రంగాలలో మెరుగైన అవకాశాలు కల్పించడం ద్వారా సామాజిక ప్రగతి సాధ్యపడుతుందని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల నుండి చెకుముకి మరియు ఇతర అంశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఈ సందర్భంగా న్యాయమూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, పాఠశాల హెడ్ మాస్టర్ బాలాజీ , టూ టౌన్ ఎస్ఐ షాహినా, అసిస్టెంట్ కౌన్సిల్స్ నాగ స్రవంతి, జ్యోతి విశ్వకర్మ న్యాయవాది మెందు రాజమల్లు, ఉపాధ్యాయులు, కానిస్టేబుల్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి.

**ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోర్సా నర సింహమూర్తి.**



**ములుగు/నూగూరు వెంకటాపురం/డిసెంబర్ 30/ అక్షరం న్యూస్:-**
పాలెం వాగు ప్రాజెక్ట్ ప్రధాన కాలువకు పిల్ల కాలువ లేనందున త్రీఫేస్ విద్యుత్ సదుపా యాన్ని కల్పించి రైతులకు న్యాయం చేయాలని ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహ మూర్తి భద్రాచలం నియోజకవర్గ శాసనస భ్యులు తెల్లం వెంకట్రావును కోరారు.శనివారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో కలిసి గిరిజన రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్య లపై వినతి పత్రాన్ని అందజేశారు.మండలంలో ఆదివాసీల సాగులో ఉన్న ప్రభుత్వ భూములకు అసైన్మెంట్ పట్టాలు మంజూరు చేయాలని కోరా మన్నారు.జెల్ల కాలనీలో నిలిచిపోయిన అంగ న్వాడీ నూతన భవన నిర్మాణ పనులు కొనసా గించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు.నూతన జూనియర్ కళాశాలలో బోధకులు లేక విద్యార్థుల నాణ్య మైన విద్యను పొందలేకపోతున్నారని తెలిపా మన్నారు.కళాశాలలో స్వచ్ఛందంగా విద్యాబో ధన చేస్తున్న స్థానికులను అతిథి అధ్యాపకు లుగా నియమించి న్యాయం చేయాలనికోరినట్లు వినతిపత్రంలో పేర్కొన్నామన్నారు.బర్లగూడెం గిరిజన గ్రామపంచాయతికి ఎస్టీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలన్నారు. గిరిజన ఉప ప్రణాళిక నిధుల నుండి గిరిజన గ్రామాల్లో అంతర్గత రహదారులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ని,కలెక్టర్ ని కోరామన్నారు.సాగులో ఉన్న పోడు భూములకు కలెక్టర్ సంతకం ఉంటేనే పంట రుణాలు ఇస్తామని బ్యాంక్ అధికారులు తిరస్కరిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా..స్పందించిన కలెక్టర్ బ్యాంక్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి త్వరలోనే బ్యాంక్ రుణాలు ఇచ్చేందుకు ఆదేశా లిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఆయన తెలి పారు.నాయకులు మహేష్,రవి, నారాయణ తది తరులు పాల్గొన్నారు.

## మూడు కోట్ల 2 7 లక్షల 28,400 సన్న పట్ల బోనస్ చెల్లించాం

**కాన్ఫరెన్సో రేవంత్ రెడ్డి**



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 30(అక్షరం న్యూస్) ఓదెల మండల కేంద్రం లో నీ రైతు వేదిక లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "రైతు పండగ" కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల రైతు సోదరులు నాయకులు అధికారులు పాల్గొని వీక్షించారు ఈ కార్యక్రమం లో ముఖ్యమంత్రి రైతు సోదరులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతు సోదరులకు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ , పెట్టుబడి సాయం, పంట నష్టానికి ఏకారకు పది వేల రూపాయలు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, రైతు భీమ లాంటి పథకాలు తెలంగాణ రైతాంగానికి అందిస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో

**ఓదెల మండల రైతులకు సన్న వడ్ల కి బోనస్ జమ అయిన వివరాలు : 30.11.2024 నాటికి**
మొత్తం రైతులు - 1065
ధాన్యం - 65536.8 క్వింటాల్
బోనస్ జమ అయిన నగదు - రూ. 32768400/- ( మూడు కోట్ల ఇరవై ఏడు లక్షల అరవై ఎనిమిది వేల నాలుగు వందలు అందించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ ఏఈఓ లు రైతులు అధికారులు పాల్గొన్నారు

# వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలి

**స్టేషన్‌కు వచ్చిన బాదితులకు భరోసా ఇవ్వాలి.**

**నీతి నిజాయితీలతో విధులను నిర్వర్తించాలి : పోలీస్ కమిషనర్ . శ్రీనివాస్ ఐపిఎస్.,**

**నూతన సివిల్ కానిస్టేబుల్ లకు నియామక ఉత్తర్వులు అందజేత**



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి నవంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, పోలీసింగ్ ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించాలని వృత్తిపరమైన జీవితంలో ఉన్న స్థాయికి ఎదగాలని బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి భరోసా ఇచ్చేలా విధి నిర్వహణ ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి సూచించారు.లిరామగుండము పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ%%.లి రామగుండము పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుండి పోలీస్ శాఖకు ఎంపికైన లి392 మంది ఇందులో 236 మంది సివిల్ కానిస్టేబుళ్లు, అందులో 83 మంది సివిల్ మహిళా కానిస్టేబుళ్లు, 156 మంది ఆర్మడ్ కానిస్టేబుళ్లు, అందులో 37 మంది ఆర్మడ్ మహిళా కానిస్టేబుళ్లు,లి వివిద పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని ఈ రోజు కమీషనరేట్ కు రావడం జరిగిందని ఈ రోజు నుండి కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని దిశానిర్దేశం చేశారు. విధి నిర్వహణలో కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యమివ్వాలన్నారు. పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిని ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురికా కుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు ఆదరిస్తారన్నారు. పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. పోలీసు శాఖ అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని అంకిత భావంతో సేవలుంది స్త వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ పోలీసులకు మంచి గుర్తింపు ఉన్నదని, చట్టబద్ధమైన పౌరులుగా మీ సేవలను చూసి సమాజం గౌరవించేలా ఉండాలన్నారు. ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ ,నిబద్దత తో పనిచేసి పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని, కమీషనరేట్ కు, తెలంగాణ పోలీస్ కు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎ ఆర్ ఏసీపీ సుందర్ రావు, ఎఓ అశోక్ కుమార్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, శ్రీనివాస్, సూపరిండెంట్ల ఇంద్ర సేనా రెడ్డి, మనోజ్ కుమార్,సంధ్య, ఇన్స్పెక్టర్ లు, ఆర్ ఎస్ ఐ లు పాల్గొన్నారు.



## మృతురాలు లక్ష్మి నేత్రాలు దానం చేసిన కొడుకు భారత్ గ్యాస్ డీలర్ సత్యనారాయణ

**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 30**



(అక్షరం న్యూస్) ఓదెల గ్రామానికి చెందిన భారత్ గ్యాస్ డీలర్ క్యాతం సత్యనారాయణ మాతృమూర్తి క్యాతం లక్ష్మి మృతి చెందడంతో మృతురాలు నేత్రాలను దానం చేసి ఇద్దరు అందులకు చూపును ప్రసాదించేందుకు సహకరించారు లక్ష్మి నేత్రాలను సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మ చారి ఆధ్వర్యంలో టెక్నీషియన్ గాజుల సతీష్ నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ కు పంపించారు

## 17 తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి అదనపు కలెక్టర్ డి.వేణు

**పెద్దపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ -30 అక్షరం న్యూస్**

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం 17 తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని లిఅదనపు కలెక్టర్ డి.వేణులి అన్నారు.శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్దపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూర్, కొత్తపల్లి గ్రామాలలో లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా లి అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం 17 రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించే లా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 100% కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పెద్దపల్లి పర్యటనను విజయవంతం చేయాలి..

**పెద్దపల్లిలో జరగబోయే నిరుద్యోగ విజయోత్సవ సభకు పకడ్బందీ ఏర్పాట్లు.**



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 30 అక్షరం న్యూస్**

డిసెంబర్ 4 వ తేదిన గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి గారి పెద్దపల్లి పర్యటన నేపథ్యంలో జన సమీకరణ మరియు తదితర అంశాలపై పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి మండలం మరియు పెద్దపల్లి పట్టణ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ ఉద్యమకారుడు దేవి చంద్రయ్య కళ్ళు సజీవం..



**జ్యోతి నగర్ నవంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కన్నాల గ్రామానికి చెందిన దేవి చంద్రయ్య (58) ఉదయము గుండెపోటుతో మరణించగా కుటుంబ సభ్యులు సదాశివ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా సలహాదారులు దేవి లక్ష్మి నరసయ్య ద్వారా ఎల్వీ ప్రసాద్ కంటి దవాఖానకు నేత్రాలు దానం చేశారు. కుటుంబ సభ్యులు భార్య రమాదేవి.. కూతురు సింధు.. సోదరుడు దేవి శ్రీనివాస్.. లకు సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కన్నాల మాజీ ఎంపీటీసీ దేవి స్రవంతి, అబ్దుల్ ఖాదర్ బాషా కాసర్ల రాజేశ్వరి. తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాకాల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక గోదావరిఖని చౌరస్తాలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి రామగుండం శాసనసభ్యుడు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసి నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. పి.మల్లికార్జున్,కాల్వ లింగస్వామి , మహంకాళిస్వామి, దిటి బాలరాజు, మల్లేష్ యాదవ్,ఆశ్వపతి శివప్రసాద్, నర్సింగ్,తిప్పారపు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ప్రారంభం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖని బార్ అసోసియేషన్ హాల్ లొ సిగ్మా హాస్పిటల్ వారితో న్యాయవాదులకు,వారి కుటుంబ సభ్యులకు, కోర్ట్ సిబ్బందికి వారి ఆరోగ్యం కొరకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. వెంకట్ సచిన్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి సతీష్ , ప్రధాన క్యార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్, కమిటీ మెంబెర్స్, సీనియర్, జూనియర్, మహిళా నాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నరు.న్యాయ మూర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూప్రతివారు కుడా ప్రతి 6 నెల ఒక్కసారి మెడికల్ చెకవ్ చేసుకొని ఆరోగ్యాని కాపాడుకోవాలని తెలిపారు.

## 24 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తికే అంకితం...ఆమె సేవలు ఘననీయం

**-జిల్లా హెచ్ఎం అసోసియేషన్ అధ్యక్షులు జినుక మల్లేష్**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 30 అక్షరం న్యూస్:**

24 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తికే ఆమె అంకితమని...ఆమె సేవలు ఘననీయమని పెద్దపల్లి జిల్లా హెచ్.ఎం అసోసియేషన్ అధ్యక్షులు జినుక మల్లేష్ అన్నారు. రామగిరి మండలం బేగంపేట జెడ్ పి హెచ్ పాఠశాల గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయురాలు అల్లం లూర్ధు మేరిని పదవీ విరమణ కార్యక్రమం స్థానిక ఉపాధ్యాయుడు మల్కా రామకృష్ణారావు అధ్యక్షతన జరగగా, మల్లేష్ గా విచ్చేశారు. ప్రతి పాఠశాలలో ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా శాలువాలు పూలుమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ లు కొమురయ్య (రామగిరి), ఇరుగరాళ్ల ఓదెలు( ముత్తారం), దాసరి లక్ష్మి (మంథని), టి.విమల (పాలకుర్తి) హెచ్.ఎం లు తూము శోభన్ రావు,లక్ష్మి, పద్మారాణి,మోసం శ్రీనివాస్, ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు బ్లాంకెట్లు బాధితులకు బియ్యం పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ స్ఫూర్తి




**జ్యోతి నగర్ ఎన్ టి పి సి నవంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యంలో శనివారం లయన్ పోలంపల్లి గంగరాజు హేమలత దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా గతంలోస్థానిక ప్రెస్ క్లబ్లో పనిచేసి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నటువంటి దస్తగిరి కి 50 కిలోల బియ్యము, వీధి నిరాశ్రయులకు శీతాకాలం సందర్భంగా చలి బాగా ఉన్నందున వారికి బ్లాంకెట్లు పంపిణీ చేశారు. మధ్యాహ్నం వీధి నిరాశ్యులకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. మరో పెద్దపల్లి జిల్లా నేత్ర వైద్య శిబిరం నిర్వాహ చైర్మన్, మా పాస్ట్ ప్రెసిడెంట్ సంధినేని గోపాల్ రావు కుమారుడు జన్మదిన సందర్భంగా ఎన్టిపీసీ లొని సాయి సేవాసమితిలో మధ్యాహ్నం 12:30 గంటలకు విద్యార్థులకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నార్ల ప్రసాద్, సెక్రెటరీ మామిడిపెల్లి శ్రీధర్,కోశాధికారి కోదాటిప్రవీణ్, జయప్రకాశ్ చౌడ, గుంత వినోద్, మాజీ అధ్యక్షులు సంధినేని గోపాలరావు, కొలిపాక సతీష్, నల్లమాసు మల్లికార్జున్, పోలంపల్లి గంగరాజు, రెడ్డి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు కృష్ణవేణి పాఠశాల ముందంజ

**పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతిరెడ్డి**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 30 అక్షరం న్యూస్:**

పిల్లలలోని సృజనాత్మకతాను వెలికి తీసేందుకు కృష్ణవేణి పాఠశాల ముందంజలో ఉంటుందని కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ అన్నారు.శనివారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గల స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఎస్ ల్ సీ ( స్టూడెంట్ ల్ఈ డి కాన్ఫరెన్స్ ) కార్యక్రమంను కృష్ణవేణి పాఠశాల వేదికగా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం ను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల.తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల.శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు కృష్ణవేణి పాఠశాల ముందు వరసలో ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు చేసిన ఆక్టివిటీస్ కూడా చాలా బాగున్నాయని, వీటిని తయారుచేయడం లో ఉపాధ్యాయునిల పాత్ర ఎంతవుందో అంతకంటే విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర ఎక్కువ అని, ఇలాంటి కార్యక్రమం నకు ప్రతి పేరెంట్ సహకారం అందించాలని అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిల్లల తల్లిదండ్రులు నుంచి వారి అభిప్రాయాలను సేకరించగా, వారి నుండి మంచి అభిప్రాయాలు వెలుబుచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి సచ్ దేవా స్కూల్‌లో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన



**జ్యోతి నగర్ ఎన్టిపిసి పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీ .పి.సి లోని టి.టి. యస్ లో గల సచ్ దేవ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ లో శనివారం సైన్స్ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి త ముఖ్య అతిథి గా ఈజీ ఎం హెచ్ఆర్ బిజైకుమార్ సిక్టర్ , అతిథులు గా డీజీఎం ప్రవీణ్ కే చౌదరి , . డీజీఎం హెచ్ఆర్ వెంకటేశ్వర్లు రవి సబావత్ కెవిఎంకె శ్రీనివాస్, పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ జ్ఞాన్ చంద్ ఘనంగా ఆహ్వానించారు.అనంతరం ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేయగా కార్యక్రమం ప్రారంభ మైనది. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాలైన సైన్స్ మోడల్స్, అలాగే తెలుగు, హిందీ, ఇంగ్లీషు సోషల్ మొదలైన సబ్జెక్టులలో అనేక విజ్ఞాన విషయాలను తెలుపు పరికరాలతో ఉన్న వాటిని అతిథులు అన్ని వివరాలు అడిగి తెలుసుకొన్నారు.ముఖ్యంగా విద్యార్థులు చేసిన పలురకాలు 280 మోడల్స్ పైగా తయారు చేసి ప్రదర్శించగా వాటిలో 'సముద్రమధనం, తెలంగాణ సచిదాలయం, రోబోటిక్ కారు, సీతారాముల రపంచవటి, రామసేతువు, మొదలైనవి విశేషంగా ఆకర్షించాయి.ముఖ్య అతిథిగారు మాట్లాడుతూ ఇటువంటి వైజ్ఞానిక కార్యక్రమాలు, ఎక్కువగా జరగాలని, ఇవి విద్యార్థు లలోని సృజనాత్మక శక్తిని వెలికి తీయటానికి చక్కగా ఉపయోగ పడుగలవని, విద్యార్థు అందరినీ ప్రశంసించారు ఇటువంటి మంచి కార్యక్రమాలు విద్యార్థులు చేయునట్లుగా వారిని ప్రోత్సహించిన ప్రిన్సిపాల్ జ్ఞానచంద్ గారిని ప్రశంసించారు.ఈ విజ్ఞాన ప్రదర్శనను తిలకించటానికి వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు సుమారు 800 మందికి పైగా వచ్చి చూసి ఆనందించారు.పాఠశాల ప్రిన్సిపాల్ జ్ఞాన్ చందారు, హెచ్ఎం ఆర్యతి, మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



## అభ్యుదయ కవి నూనె రాజేశం ను పరామర్శ



రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 30 అక్షరం న్యూస్:
ఇటీవల సర్జరీ చేసుకున్న కల్వచర్ల గ్రామానికి చెందిన అభ్యుదయ కవి నూనె రాజేశం ను శనివారం రామగిరి పాత్రికేయులు, నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమం లో అర్జీ –3 టీబిజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య, సీనియర్ జర్నలిస్ట్ పీవీ రావు, బుర్ర తిరుపతి గౌడ్, మల్యాల రమేష్, చింతం కిరణ్, నాయకులు ఒర్రె.సురేష్, తన్నీరు.ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు

ఓదెల/ పెద్దపల్లి నవంబర్30(అక్షరం న్యూస్)



మాజీ ఎంపీ. ప్రస్తుత చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదిన పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్పీ రాజయ్య గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ నేపథ్యంలో ఓదెల మండలంలోని కొలనురు గ్రామంలో జిల్లా సెకండరీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు బుక్కులు.. పెన్నులు పంపిణీ చేశారు సంబరాలు నిర్వహించుకున్నారు అనంతరం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ రాజయ్య గౌడ్ మాట్లాడుతూ వివేక్ వెంకటస్వామి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకుంటూ ఇంకా అత్యున్నత పదవులు అలంకరించి ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటూ వివేక్ వెంకటస్వామి అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు. జీవివి కుటుంబ అనుచరుడు మాటూరి రవి" .. బొమ్మ కంటి రవి. ఆసరి ఎర్రన్న. కంది కుమారస్వామి. మహమ్మద్ అఫ్జల్. కొంగరి రాజయ్య. తదితరులు పాల్గొన్నారు

## రైఫిల్ షూటింగ్ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు




పెద్దపల్లి టౌన్ నవంబర్ 30 అక్షరం న్యూస్
ఈనెల 28వ తేదీన పెద్దపల్లి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైఫిల్ షూటింగ్ పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన ఎస్.అక్షయ్, బి. అఖిల్, జి.అక్షిత, ఎం.లక్ష్మీ ప్రసన్న,ఎన్. అక్షిత, ఈనెల 30 నుండి డిసెంబర్ 2 వరకు హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీలో జరిగే రాష్ట్ర పోటీలలో పాల్గొనన్నుట్లు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్థానిక ఎంఈఓ సురేంద్ర కుమార్ మరియు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు

## సెపక్ టక్రా — సెస్టో బాల్ జాతీయ స్థాయి పోటీలకు గాయత్రి విద్యార్థుల ఎంపిక

– అభినందించిన గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్



పెద్దపల్లి టౌన్ నవంబర్ 30 అక్షరం న్యూస్
తెలంగాణ సెస్టో బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 20 న జగిత్యాలలో నిర్వహించిన స్టేట్ టీమ్ బాయ్స్ అండ్ గర్ల్స్ సెలెక్షన్స్ ట్రయల్స్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 9వ తరగతి విద్యార్థినులు అల్లెంకి మహాలక్ష్మి, కర్ర రుహిక, భూక్యా గీతిక, పెద్ది వెంకట్ మాధవ్ లు, 8 వతరగతి కి చెందిన అచ్చు లాస్య ప్రియ భూక్యా నందిని లు అద్భుత ప్రతిభ చూపి, డిసెంబర్ 6, 7, 8 వ తేదీల్లో పంజాబ్ లోని సునామ్ లో జరిగే జాతీయ స్థాయి సెస్టో బాల్ పోటీలకు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ గారు జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవలం చదువు పైనే దృష్టి పెట్టకుండా శారీరక, మానసిక వికాసం లో ముఖ్య పాత్ర పోషించే క్రీడల పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక అయ్యేలా కృషి చేస్తూ, పాఠశాలకు, జిల్లాకు గొప్ప పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు

## 31 మందికి కంటి శస్త్ర చికిత్స పూర్తి పండ్లు పంపిణీ చేసిన మాజీ ఎంపిటిసి




ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 30(అక్షరం న్యూస్)
ఓదెల:మండల కేంద్రం నుండి 31 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చల్మెడ ఆనందరావు ఆసుపత్రిలో కరీంనగర్ లో విజయవంతమయ్యాయని మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్ తెలిపారు. ఆపరేషన్ చేయించుకున్న ప్రతి ఒక్కలకు చల్మెడ ఆనందరావు హాస్పిటల్ కి చేరుకొని పండ్లు పంపిణీ చేసిన శంకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ చల్మెడ ఆనందరావు హాస్పటల్లో ఉచిత కంటి ఆపరేషన్ చేసుకున్న సభ్యులకు ఉచిత రవాణా భోజన వసతులు కల్పించామన్నారు.ఉచిత కంటి శస్త్ర చికిత్సలకు సహకరించిన నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్,డా.అనురాగ్ పవార్,లగిశెట్టి వంశీకి కృతజ్ఞతలు తెలిపారు.ఇంకా ఎవరైనా కంటిలో పొరలు ఉన్నవారు నేరుగా సంప్రదిస్తే మరో సారి క్యాంప్ నిర్వహించి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గీతాంజలి డిగ్రీ కళాశాల కరెస్పాండంట్ పల్కపాటి రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రహరి నిర్మాణాన్ని కూల్చిన కమిషనర్‌పై చర్య తీసుకోవాలి

ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి. -మాదిగ బాధితులకు న్యాయం చేయాలి.





మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 30.
ప్రహరి నిర్మాణాన్ని కూల్చిన కమిషనర్ నోముల రవీందర్ పై చట్ట ప్రకారం చర్య తీసుకుని, అతనిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి మాకు న్యాయం చేయాలని దళిత మాదిగ కుల సంఘ బాధితులు దాసరి రాములు, దాసరి గోపాల్, దాసరి వెంకన్న, దండు వెంకన్న, ధర్మారపు ఎల్లయ్య, దాసరి వెంకటమ్మ లు డిమాండ్ చేశారు. పురపాలక సంఘ పరిధిలోని హైమా గార్డెన్ సమీపంలో నూతనముగా నిర్మిస్తున్న పురపాలక సంఘ కార్యాలయం సమీపంలో ఉన్న సర్వేనెంబర్ 253లో 6 ఎకరాల 29 గుంటల భూమిలో ప్రహరి గోడ నిర్మాణం చేశారు. అట్టి ప్రాహారిణి పురపాలక సంఘ కమిషనర్ నోముల రవీందర్ ఆదేశానుసారం నవంబర్ 28 న తన సిబ్బంది జెసిపి తో కూల్చి ధ్వంసం చేశారని తెలిపారు. శనివారం ప్రహరీ నిర్మాణం కూల్చివేసిన భూమిలో దళిత మాదిగ కులానికి చెందిన బాధితులు నిరసన తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తాత, తండ్రులు నాటి రజాకార్ నవాబుల వద్ద పాలేరుగా పనిచేస్తే దానికి కృతజ్ఞతగా సర్వేనెంబర్ 253లో 6 ఎకరాల 29 గుంటల భూమిని ఇనాం ఇచ్చారని తెలిపారు. అట్టి భూములు తమ పూర్వీకులు సాగుచేసి పంటలు పండించి కాపాడుకుంటూ వచ్చారని తెలిపారు. తాము మున్సిపాలిటీ పరిధిలోని 31 వ వార్డు హరిజనవాడకు చెందిన దళిత మాదిగ కులానికి చెందిన వారమని తమభూమి తమ నివాసలకు దూరముగా ఉండటం వలన అట్టి భూమిని అప్పటి తెరాస ప్రభుత్వం నూతనముగా నిర్మిస్తున్న పురపాలక సంఘ నూతన భవనానికి కొంత భూమి తీసుకుందని తెలిపారు. దానిపై తాము ఎస్సీ ఎస్టీ కమిషన్ కు, ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసేమని కేసు విచారణలో ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా తమభూమి ప్రక్కనే గల మరి కొంతమంది అగ్రకుణానికి చెందినవారు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమణకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి నుండి తమ భూమిని కాపాడుకునేందుకు నిరుపేదలమైన దళిత మాదిగ కులానికి చెందిన బాధితులమంతా కలిసి రూపాయ రూపాయి కలుపుకొని సుమారు రూ.. 5 లక్షల తో ప్రహరీ నిర్మాణం చేసినట్టు తెలిపారు. అటు నిర్మాణాన్ని పురుపలక సంఘ కమిషనర్ నోముల రవీందర్ ఎలాంటి సమాచారాన్ని తమకు తెలియజేయకుండా ప్రహరీ గోడలు కుల బట్టి ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కమిషనర్ ను కలిసి వివరణ కోరగా శాసనమండలి సభ్యులు తక్కెళ్ళపల్లి రవీందర్ రావు చెప్పడంతోనే ప్రహరీ నిర్మాణాన్ని కూల్చి వేసినట్లు చెప్పినట్లు వారు తెలిపారు. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్, పురపాలక సంఘ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రహరీ నిర్మాణాన్ని కూల్చివేసిన పురపాలక సంఘ కమిషనర్ నోముల రవీందర్ పై శాఖపరమైన చర్యలు తీసుకొని, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు తమకు న్యాయం చేయాలని వారి డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో రాస్తారోకోలు ధర్నాలు చేస్తామని ఇట్టి విషయాన్ని ప్రభుత్వ అధికారుల, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో పుచ్చకాయల అశోక్, పుచ్చకాయల బాలకృష్ణ, దాసరి పద్మ, పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో నేడు పూలే అంబేడ్కర్ జ్ఞానమాల ప్రారంభం

ప్రారంభకులు, పరికిపండ్ల నరహరి, సీనియర్ ఐఏఎస్ -మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ,

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



బాబాసాహెబ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన,భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు గడుతున్న సందర్భంగా గోదావరిఖని పట్టణంలో ఆదివారం ఉదయం పదిగంటలకు, పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు, ఈ కార్యక్రమానికి మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్, పరికిపండ్ల నరహరి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్, ఎస్, వరుణ్ కుమార్, సింగరేణి ఆర్ జి, వన్ ఏరియా హాస్పిటల్ అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్, కిరణ్ రాజ్ కుమార్, మంచిర్యాల ఏసిపి, ఆర్, ప్రకాష్, గోదావరిఖని వన్ టౌన్, సిఐ, ఏ ఇంద్రసేనారెడ్డి, తోపాటు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ రాష్ట్ర నాయకులు వివిధ రాజకీయ వాటిలో నాయకులు కార్పొరేటర్లు, పాల్గొంటున్నట్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ జర్నలిస్టు, బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి, కొంకటి లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు లంక సదయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, కాంపల్లి, సతీష్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద, మహేందర్,తెలిపారు, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ,పూలే అంబేద్కర్, జ్ఞానమాల, కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు

## మైనారిటీ విద్యార్థులు విదేశాలలో అడ్మిషన్ కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి




పెద్దపల్లి టౌన్ నవంబర్ 30 అక్షరం న్యూస్
తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్టరు అండ్ కమీషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలోని మైనారిటీ విద్యార్థులకు ముఖ్యమంత్రి ఓవర్ సీస్ పథకము క్రింద స్కాలర్ షిప్ ఆర్థిక సహాయము కొరకు ఇంజనీరింగ్ లో 60 శాతం మార్కులు ఉండి పోస్టు గ్రాడ్యుయేట్ చేయుటకు మరియు పిజి లో 60 శాతం మార్కులు వచ్చి డాక్టరేట్ చదువుటకు ఫుల్ సీజన్ 2024 1 ఆగస్టు 2024 నుండి 31 డిసెంబర్ 2024 వరకు విదేశీ యూనివర్సిటీలలో అడ్మిషన్ తీసుకొన్న మైనార్టీస్ విద్యార్థులు ఆన్ లైన్ లో నమోదు చేసుకొనుటకు మైనార్టీస్ సంక్షేమ శాఖ తెలంగాణ ప్రభుత్వము ప్రకటన జారీ చేసినారు ధరఖాస్తు దారుని కుటుంబ సంవత్సర ఆదాయము 5 లక్షల రూపాయల లోపు ఉండవలెనని అమెరికా యూకే ఆస్ట్రేలియా కెనడా సింగపూర్ ఫ్రాన్స్ జర్మనీ జపాన్ న్యూజిలాండ్ మరియు దక్షిణ కొరియా దేశములలోని యూనివర్సిటీలలో అడ్మిషన్ పొంది ఉండవలెను మరియు మిగతా అర్హత వివరములు వెబ్సైటు లో చూసుకొనవలెను కావున అర్హత కలిగిన మైనార్టీస్ విద్యార్థులు తేది 01.12.2024 నుండి తేది.31.12.2024 సాయంత్రము 5–00 గంటల లోపు ఆన్ లైన్ www.telanganaepass.cgg.gov.in లో ధరఖాస్తు చేసుకొని సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో సహా మూడు జతల జిరాక్స్ ప్రతులతో తేది.20.01.2025 సాయంత్రం 5–00 గంటల లోపు జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖ అధికారి పెద్దపల్లి కార్యాలయంలో సమర్పించాలని కోరినారు ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల ఉపకార వేతనము ఆర్థిక సహాయము రెండు విడతలలో మరియు 60 వేల రూపాయల వరకు విమాన చార్జీలు చెల్లించబడును ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీ జే.రంగారెడ్డి జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖ అధికారి ఎఫ్ఎసి పెద్దపల్లి తెలియజేసినారు.

## లకావత్ వెంకటేశ్వర్లుకి అభినందనల వెల్లువ

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 29 /అక్షరం న్యూస్ :
తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులుగా లకావత్ వెంకటేశ్వర్లు ని నియామకం చేసిన సందర్భంగా స్థానిక శ్రీ అభయాంజనేయ స్వామి పార్క్ ప్రాంగణంలో గ్రీన్ భద్రాద్రి, లయన్స్ క్లబ్, రెడ్ క్రాస్, రోటరీ క్లబ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో భారీ ఎత్తున అభినదన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వక్తలు మాట్లాడుతూ, లకావత్ వెంకటేశ్వర్లు గతం లొ దిశ కమిటీ సభ్యులుగా, తదుపరి ఆత్మ కమిటీ చైర్మన్ గా, ప్రస్తుతం జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులుగా అంచెలంచెలుగా ఎదుగుతున్న, అందరితో సౌమ్యంగా ఉంటు, అందరి మనిషిగా ఉంటున్న ఎల్. వి. ముున్ముందు మరిన్ని పదవులు అలంకరించాలని, భవిష్యత్తులో భద్రాచలం అభివృద్ధికి తోడ్పాటు అందిచాలని, ఈ యొక్క గౌరవం భద్రాద్రి పౌరులదరికి దక్కినట్లు భావిస్తున్నామని వక్తలు తెలియజేసారు.



ఈ కార్యక్రమంలో యశోద రాంబాబు, పాకాల దుర్గాప్రసాద్, మోటార్ వెహికల్ ఇన్స్పక్టర్ సంఘం వెంకట పుల్లయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామలింగేశ్వరరావు, గ్రీన్ భద్రాద్రి ఫాస్ట్ ప్రెసిడెంట్ లయన్ డా. గోళ్ళ భూపతి రావు, రోటరీ క్లబ్ అధ్యక్షులు బాలాజీ , కార్యదర్శి సాగర్, కోశాధికారి శ్రీనివాస్, ప్రభాకర్ గుప్తా, హరిశ్చంద్ర నాయక్, ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తిరాజు, పరిమి సోమశేఖర్, పల్లింటి దేశప్ప, సోమరౌతు శ్రీనివాస్, గాదె మాధవ రెడ్డి, ఎస్. కె. అజీమ్, చారుగుళ్ళ శ్రీనివాస్, పామరాజు తిరుమలరావు, కామిశెట్టి కృష్ణార్జునారావు రావు, చారుగుళ్ళ వెంకట నాగ భూషణం, కుంచాల రాజారాం, రఫి, పరిటాల విష్ణుమూర్తి, వీధుల రాంబాబు పూసం రవి కుమారి, బ్రహ్మారెడ్డి, సానికొమ్ము శంకర్ రెడ్డి, అన్నె రాంరెడ్డి, కొత్తా రామకృష్ణ, వెంకటేశ్వర రావు, మొతుకూరి వీరయ్య, భూషణ రావు, చలపతిరావు, బన్సీలాల్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలు బంద్ విజయవంతం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -30(అక్షరం న్యూస్ )**
వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు లో భాగంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ ముస్తాబాద్ మండల కేంద్రంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్ ఆధ్వర్యంలో విజయవంతం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో వరుసగా ఫుడ్ ఫాయిజన్ ఘటనలు జరుగుతున్నా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదని .ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదు మండిపడ్డారు .గురుకుల ఆశ్రమ పాఠశాలల్లో అధికారుల పర్యవేక్షణ నిర్వహణ లోపంతో విద్యార్థుల పాలిట శాపంగా మారింది అన్నారువిద్యార్థులు చనిపోతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు,గురుకులాలు సమస్యలతో సతమతం అవుతున్నాయిఅనీ ఆవేదన వ్యక్తం చేశారు .. రాష్ట్రంలో ముఖ్యమైన విద్యారంగానికి మంత్రి లేకుండానే సంవత్సరం గడిచిపోతుంది అని, ఏద్దేవా చేశారు .ఈ సమస్యలు పై కనీసం సమీక్ష చేసే పరిస్థితి రాష్ట్రంలో లేకుండా పోయిందిఅని, గురుకుల ఆశ్రమ పాఠశాలల్లో అధికారుల పర్యవేక్షణ నిర్వహణ లోపంతో విద్యార్థుల పాలిట శాపంగా మారింది అన్నారు.వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూప్రభుత్వ పాఠశాలల బంద్ కు పిలుపునిచ్చింది అని తెలిపారు. గురుకుల ,కేజీవిపి, ఆశ్రమ పాఠశాలు, ప్రభుత్వ స్కూల్స్ లో తరచుగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. నాణ్యమైన పోషక ఆహారం పెట్టడటం లేదని, సంబంధిత విద్యాశాఖ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సరైంది కాదని మండిపడ్డారు. వెంటనే విద్యాశాఖ మంత్రి ని నియమించాలని డిమాండ్ చేశారు . . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్, మండల నాయకులు ఉత్తర్ల భాను శివతేజ ,బండి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ నమోదు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)నవంబరు 30:**
తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండలంలో ముమ్మరంగా సాగుతుంది. మండలంలోని వెల్ది, మంగలిబండ, జాఫరగూడెం గ్రామాలలో శనివారం జరిగిన టీడీపీ సభ్యత్వ నమోదు కార్య క్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందని టీడీపీ మండల అధ్యక్షుడు బొక్క రాంచంద్రయ్య తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా నాయకుడు ఎడ్ల మల్లేష్ మాట్లాడుతూ రూ.100 చెల్లించి టీడీపీ సభ్యత్వం తీసుకోవాలని, సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.5 లక్షల భీమా సౌకర్యం ఉంటుందని అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడునారా చంద్రబాబు నాయుడుపై అభిమానంతో పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి చాలా మంది ఉత్సహంగా ముందుకు వస్తు న్నారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉమ్మగోని నర్సయ్య, ఎండి.జహంగీర్, కొంగరి నర్సింగరావు, సత్తయ్య, నిర్మల, శ్రీనివాస్, లక్ష్మయ్య, రవి. వినయ్. వెంకటయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని తిలకించిన రైతులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 30**
: మహబూబ్ నగర్ లో శనివారం జరిగిన రైతు పండుగ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడిన ప్రసంగాన్ని మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన టీవిలో మండలంలోని పలువురు రైతులు తిలకించారు. రైతు సంక్షేమం కోసం ఒకే సంవత్సరంలో వ్యవసాయానికి రూ.54 వేల 280 కోట్లు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వమని సిఎం రేవంత్ రెడ్డి అనడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు, రైతులే నా అంబాసిడర్లు అంటూ రాబోయే రోజుల్లో ప్రభుత్వం చేపట్టే మంచి కార్యక్రమాలు అన్నింటినీ ప్రజలకు మీరే వివరించాలని, అవసరమైతే వాటిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత రైతులపై ఉందని ముఖ్యమంత్రి అన్నారు కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస రెడ్డి, ఎఇవోలు,కళ్యాణి,కల్పన,స్వాతి,సుకన్య, వినోద్, సుస్మిత, సౌజన్య తోపాటు రైతులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జన సభను విజయవంతం చేయాలి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)నవంబరు 30 :**
వరంగల్లో డిసెంబర్ 6న జరిగే సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జన సభను విజయ వంతం చేయాలని సిపిఐ ఎంఎల్ బరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య అన్నారు. మండల కేంద్రంలో శ నివారం ఈ మేరకు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన సభకు ప్రజస్వామికవాదులు, విద్యార్థులు, రైతులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జీడీ సోమయ్య, కొనకటి కళింగరాజు, గాయల బాబు తదితరులు పాల్గొన్నారు

# వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -30(అక్షరం న్యూస్ )**
మానవసేవయే మాధవ సేవగా భావించి అభాగ్యులైన వారికి తమ వంతు సహాయ సహకారులు అందిస్తూ తమ సేవలు కొనసాగిస్తూన్నారు. శనివారం ముస్తాబాద్ మండలంలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బాధ నరేష్ చీకోడ్ గ్రామంలో కడు పేద వృద్ధులు చలికి ఇబ్బందులు పడుతున్నారని వెంకటేశ్వర్ రావు దృష్టికి తీసుకెళ్లారు వెంటనే దుప్పట్లు ఇవ్వడం తో స్థానికుల తో కలిసి వృద్ధులకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం చలి తీవ్రత పెరిగిందన్నారు. వృద్ధులు ఇబ్బందులు పడకుండా తమ వంతు బాధ్యతగా దుప్పట్లు వెంకటేశ్వరరావు దంపతులు పంపిణీ చేయడం పై గ్రామం తరుపున కృతజ్ఞతలు తెలియచేశారు ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి వుండాలన్నారు.చిట్టీనేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేయడం హర్షణీయం అన్నారు.వృద్ధులు చలికాలంలో పడుతున్న ఇబ్బందుల దృష్టిలో పెట్టుకొని ఇటువంటి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం ప్రతి గ్రామంలోనూ కొనసాగించటం జరుగుతుందని గత కొన్ని సంవత్సరాలుగా ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తున్న సందర్భంలోనే ఈ ఏడాది కూడా వృద్ధులను దృష్టిలో పెట్టుకొని దుప్పట్లను వితరణ వారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధ నరేష్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గున్నాల రమేష్ గౌడ్ ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఊరడి రాజు యాదవ్ చికోడు గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి చెరుకు బుధవ్వ బైతి లక్ష్మి వడ్ల కమలవ్వ, లచ్చవ్వ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.









# కుల నిర్మూలన చైతన్యంతో..
# నేడు జరిగే జన భోజనాలను జయప్రదం చేయండి..



**సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్**

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 30 (అక్షరంన్యూస్)**
సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ ఆధ్వర్యంలో ప్రజాస్వామిక సామాజిక సంఘాల భాగస్వామ్యంతో రేపు జరిగే సకల జనుల భోజనాలను కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొనాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ పిలుపునిచ్చారు. శనివారం నాడు బల్లెపల్లిలోని మలీదు జగన్ తోటలో పార్టీ నాయకులతో కలిసి ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు..ఈ సందర్భంగా ఆవుల అశోక్ మాట్లాడుతూ కుల భోజనాలు కార్యక్రమం అదో పవిత్రమైన కార్యక్రమాల చాలామంది భావిస్తున్నారని భవిష్యత్ తరాలకు కుల భావనను రూపుమాపేందుకు ప్రత్యామ్నాయ సంస్కృతిని పరిచయం చేసేందుకు ఈ జనభోజనాలు ఉపయోగపడతాయని ఈ జన భోజనాల కార్యక్రమానికి నగరంలో ఉన్న పుర ప్రముఖులు ప్రజలు ప్రజాస్వామ్యకు వాదులు సామాజిక సంఘాలు అందరు పెద్ద ఎత్తున పాల్గొని దీన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. జన విజ్ఞాన వేదిక వారిచే మూఢనమ్మకాలపై ప్రదర్శనలు ఉంటాయని పిల్లలకు మహిళలకు పురుషులకు వేరువేరుగా ఆటపాట పోటీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం బహుమతి ప్రధానోత్సవం సందర్భంగా సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు విద్యావంతుల వేదిక నాయకులు నాగయ్య గోకినపల్లి వెంకటేశ్వర్లు స్పర్శ భాస్కర్ తదితరులు సందేశాలు ఇస్తారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కుల మతాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సివైపుల్లయ్య పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ నాయకులు కొల్లేటి నాగేశ్వరరావు కె శ్రీనివాస్ మంగతాయి రాకేష్ ఇమ్మడి వెంకటేశ్వర్లు భరత్ ధరణి కృష్ణ చైతన్య వనిత అనిత తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు చేస్తున్న సంక్షేమాన్ని చాటి
## చెప్పేందుకే రైతు పండుగ..ముస్తాబాద్
### - ప్యాక్స్ చేర్మెన్ అన్నం రాజేందర్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -30(అక్షరం న్యూస్ )**
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత సంవత్సర కాలంలో రైతులకు చేస్తున్న సంక్షేమాన్నీ చాటి చెప్పడానికే, రైతు పండగ, వేడుకలను నిర్వహిస్తోందని ముస్తాబాద్ పిఏసిఎస్ చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం పీఏసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారుశనివారం ప్రభుత్వం అధికారికంగా రైతు పండుగ కార్యక్రమాన్నీ నిర్వహించారు . గత సంవత్సరం డిసెంబర్ 7న ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రూ.2 లక్షల వరకు ఋణమాఫి చేసిందన్నారు , ముస్తాబాద్ ప్యాక్స్ పరిధిలో 547మంది రైతులకు రూ.4 కోట్ల29 లక్షల 54వేల తొమ్మిది వందల తొంబై నాలుగు రూపాయల రుణమాఫీ పూర్తి చేసిందన్నారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ అందిస్తోందని, ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో 48 గంటల్లో సొమ్ము జమచేయడం జరుగుతుందన్నారు. గతంలో తరుగు పేరిట రైతులు పడిన బాధను శాశ్వతంగా పరిష్కరిస్తూ మద్దతు ధరపై ఎటువంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తోందన్నారురైతులను రాజులుగా చేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అందుకు సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న కృషి అభినంద నీయమని కొనియాడారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో పంటించిన



సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అర్హులైన ప్రతీ రైతుల కు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్‌రెడ్డికి దక్కింద న్నారు.ఆ ధునిక వ్యవసాయ పద్ధతులతో రైతును రాజు ను చేసి దేశ చరిత్రలోనే రైతులు గొప్పస్థాయికి ఎదిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు.పంట పెట్టుబడి సాయం 5000నుండి 7500రూపాయలు ఇచ్చే దానిని వచ్చే సంక్రాతి నుండి ముఖ్య మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు.రైతు ప్రభుత్వం రైతులను లక్ష అధికారులను చేయుటకు కృత నిశ్చయంతో ఉన్నదని అన్నారు.ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మహబూబ్?నగర్ వేదికగా రైతులకు న సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన 3 లక్షల మంది ఖాతాల్లో డబ్బులు జమ ను సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో ప్యాక్స్ డైరెక్టర్లు కరెడ్ల కొండల్ రెడ్డి ఏళ్ళ యాదగిరి రెడ్డి మట్ట వెంకటరమణారెడ్డి. గాడిచర్ల రామచంద్రం ప్యాక్స్ కార్యదర్శి ముద్దం భార్గవ్. రైతు గూడ లక్ష్మ రెడ్డి. ప్యాక్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం...

**ఖమ్మం/తల్లాడ నవంబర్ 30 (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రభుత్వ విద్యాసంస్థల బంద్ భాగంగా తల్లాడ లో వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో బంద్ జయప్రదం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సత్తెనపల్లి నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న భోజన పథకాలలో నిధులు పెంచాలని విద్యార్థులకు సరైన భోజనం వసతి ఏర్పాటు చేయాలని అంతేకాకుండా మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రతినెల జీతాలు ఇవ్వాలని ఈ మధ్యకాలంలో పాఠశాలల్లో భోజనం సరిగా లేక విద్యార్థులు అస్తవ్యస్థులకు గురవుతున్నారు. ఈ మధ్యకాలంలో భోజనం సరిగా లేక విద్యార్థులు మరణించిన సంఘటనలు కూడా జరిగినవి వీటిపై వెంటనే ప్రభుత్వ స్పందించి మధ్యాహ్న భోజన కార్యక్రమానికి హాస్టల్ విద్యార్థుల కార్యక్రమానికి నిధులు కేటాయించి వారికి సరైన భోజన వసతులు కల్పించాలని అంతేకాకుండా మధ్యాహ్నం భోజన కార్మికులకి నెల జీతాలు కంపల్సరిగా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఙర్యక్రమంలో వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు పిడిఎస్ యు నాయకులు గాజుల శశి కుమార్, బొడ్డు చరణ్, కొమ్మ గిరి గోపి, ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్, ఉపేందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.



# గమ్యాన్ని ఎంచుకొని విద్యనభ్యసించాలి

**-ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల బాధ్యత కలిగి ఉండాలి. -తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల బాధ్యత కలిగి ఉండాలి.**





**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 30.**
విద్యార్థులు గమ్యాన్ని ఎంచుకొని విద్యనభ్యసించినప్పుడే జీవితానికి స్వార్ధ కథ చేకూరుతుందని మాజీమంత్రి శాసనమండలి సభ్యురాలు సత్యవతి రాథోడ్, శాసనమండలి సభ్యులు తక్కెళ్ళపల్లి రవీందర్ లు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ఉత్సవాలు నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, శాసనమండలి సభ్యులు తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, పురపాలక సంఘ వైస్ చైర్మన్ మార్నింగ్ వెంకన్న జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల బాధ్యత కలిగి ఉండాలని, అప్పుడే విద్యార్థులను సరైన రీతిలో తీర్చిదిద్దేందుకు దోహద పడుతుందని అన్నారు. ప్రస్తుత కాలంలో సమాజంలో చోటు చేసుకుంటున్న సంఘటనలు విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్ధకరముగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు సమాజంలో మారకద్రవ్యాలు, గంజా తదితర వాటికి విద్యార్థులు లోను కాకుండా తల్లిదండ్రులు తన పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లేకుంటే వారి జీవితాలు ప్రశ్నార్ధకముగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల బాధ్యత కలిగి బోధన అందించాలని,అప్పుడే వారు సమాజానికి ప్రయోజకులుగా మారి, పాఠశాలకు, కుటుంబానికి, సమాజానికి మంచి పేరును తీసుకొస్తారని అన్నారు. తమ ప్రభుత్వంలో విద్యకు పెద్దపెట్టవేసి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించమని తద్వారా అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యలు అభ్యసించేందుకు దోహద పడినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం జరుగుచుండగా ఇంత మంచి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాకపోవడం విచారకరమన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పాఠశాలలు, కళాశాలలో నాణ్యమైన పౌష్టికాహారం అందక, పరిసరాలు పరిశుభ్రముగా లేకుండా విద్యార్థిని విద్యార్థులు అనారోగ్యాల బారినపడి ఆసుపత్రుల పాలవుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం కావస్తున్న ఇంతవరకు విద్యాశాఖకు, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖలకు మంత్రులు ఏర్పాటు చేయకపోవడం సూచనియమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇటు శాఖలకు మంత్రులను ఏర్పాటు చేసి విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఫెయిర్ ఇంచార్జ్ బి అప్పారావు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, వివిధ ప్రభుత్వ ప్రవేట్ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం అసెంబ్లీ సమన్వయకర్తగా వెన్నం నియామకం

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 30.**



భద్రాచలం అసెంబ్లీ సమన్వయకర్తగా వెన్నం శ్రీకాంత్ రెడ్డిని నియమిచ్చినట్లు శనివారం ఒక ప్రకటన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలకు భద్రాచలం నియోజకవర్గ కో ఆర్డినేటర్ గా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి ఒక సంవత్సరం పూర్తి చేసుకోబోతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాలు కార్యక్రమానికి నియమించినట్లు తెలిపారు. వెన్నం నియామకం పట్ల మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## రఘునాథపల్లి మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 30:**
రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు జరుగుతున్న ఫుడ్ పాయిజన్ సంబంధించి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వ పాఠశాలల బంద్ మండలంలో శనివారం విజయవంతమైంది. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు స్వచ్ఛందంగా తరగతులను బహిస్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పొదల లవకుమార్, కందుకూరు వంశీ తేజ, అక్షిత్, గొడుగు రమేష్. రాకేష్, మనిత్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన కలెక్టర్ దివాకర..ఎమ్మెల్యే తెల్లం

**పలు అభివృద్ధి పనులకు భూమి పూజ.కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ**









**ములుగు/నూగూరు వెంకటాపురం/నవంబర్ 30/ అక్షరం న్యూస్:-**
ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి,మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని భద్రాచలం శాసనస భ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు అన్నారు. శనివారం ములుగు జిల్లా కలెక్టర్ టీ.ఎస్.దివాక రతో కలసి మండలంలో పర్యటించారు.ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన అభివృద్ధి పనులకు కలెక్టర్ తో కలిసి భూమి పూజ చేశారు.మండలంలోని బిసి మరిగూడెం, వెంకటాపురం గ్రామపంచాయతీలలో పలు వాడలలో అంతర్గత సిమెంటు రహదారులు, అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణం,పాఠశాల విద్యార్థులకు టాయిలెట్ పనులకు శంకుస్థాపన చేశారు.ఫ్రీ స్కూల్ పిల్లలకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.అనంతరం బీసీ మరి గూడెం లోని మండల పరిషత్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 61 మంది లబ్ధిదారు లకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అంగన్వాడీలోని చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు.అనంతరం తెల్లం మాట్లాడుతూ... అంగన్వాడి కేంద్రాల్లో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించి నాణ్యమైన విద్యా బోధన పొందేందుకు కృషి చేయాలన్నారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలు,ఆడపడుచుల అభివృద్ధి, సంక్షేమం కోసం అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని వెంకటరావు అన్నారు.ఇప్పటికే రైతులకు రెండు లక్షల రుణమాఫీ,ఐదు వందల రూపాయలకే ఉచిత గ్యాస్ పంపిణీ చేస్తుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వ మని రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంద న్నారు.పేదలకు సంక్షేమ పథకాలు అందించ డమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు.రైతులకు రుణమాఫీ,రైతు బోనస్,రైతు బీమా వంటి పథకాలతో రైతు సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారు కుమార్,ఎస్సై కొప్పుల తిరుపతి రక్షణ వలయంలో ఆద్యంతం ఎమ్మెల్యే పర్యటన సజావుగా సాగింది.ఈ కార్యక్రమంలో తహశీ ల్దార్ లక్ష్మీ రాజయ్య,ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంపిఒ హనుమంతరావు, సిడిపిఒ ధనలక్ష్మి, పిఎసిఎస్ అధ్యక్షులు మోహనరావు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,సీనియర్ నాయకులు మన్యం సునీల్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదు దార్లపట్ల సత్ర్పవర్తనతో వ్యవహరించాలి

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 30.**



పోలీస్ స్టేషన్ కు వివిధ సమస్యలతో వచ్చే ఫిర్యాదు దార్లపట్ల సత్ర్పవర్తనతో విహరించాలని అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య సూచించారు. నూతన ఎస్సైలుగా శిక్షణ పూర్తి చేసుకొని ప్రొబిషనరీ ఎస్సైలుగా జిల్లాకు వచ్చిన వారు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య శనివారం మర్యాదపూర్వకముగా కలిశారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఎస్సై ఉద్యోగం సాధించి విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుని జిల్లాకు వచ్చినందుకు అభినందించారు. ప్రొబిషనరీ ఎస్ఐలకు ఒక నెల రోజుల శిక్షణ గురించి మహబూబాబాద్ జిల్లా పరిధిలో పోలీస్ స్టేషన్లకు కేటాయించడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్ లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని, నీతి నిజాయితీగా విధులు నిర్వహించి డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు. విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించవద్దన్నారు. అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రొబిషనరీ ఎస్ఐల వివరాలు ఇలా ఉన్నాయి.
1 కే. రవికుమార్ 2- ఖాదర్ పాషా 3 పి. నరేష్ 4 ఎం. శివ రామ కృష్ణ 5 మైబూభి 6 అంజమ్మ 7 మౌనిక.

# వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్

**రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగకుండా చర్యలు తీసుకోవాలి**
**మధ్యాహ్న భోజనానికి ధరలకు అనుగుణంగా అధిక నిధులు కేటాయించాలి**



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 30 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపుల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో విజయవంతంగా ప్రభుత్వ పాఠశాలల బంధు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల ప్రీతం మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ మధ్యకాలం నుండి ప్రభుత్వ పాఠశాలలలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు వెలుగు చూస్తున్నాయని వారు అన్నారు విద్యార్థులు హాస్పిటల్ పాలవుతున్నారు అయినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఏమాత్రం కూడా విద్యార్థులను పట్టించుకోకుండా విద్యారంగాన్ని చిన్నచూపు చూస్తున్నారని వారు ఈ సందర్భంగా అన్నారు మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు ఇవ్వలేకపోవడం వల్ల వంట కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం వలన నాణ్యమైన భోజనం ఇవ్వడం లేదు దీనివల్లనే విద్యార్థిని విద్యార్థులు అందరికీ ఫుడ్ పాయిజన్ లాంటి ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని వారు మండిపడ్డారు కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పేద విద్యార్థుల పైన చిన్న చూపు వీడి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైనటువంటి మెరుగైనటువంటి భోజన సదుపాయాన్ని అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో అనేకమైన ఉద్యమ కార్యక్రమాలకు రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిస్తామని వారు హెచ్చరించారు ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆర్నాకొండ అదిత్య అరవింద్ అభి వంశీ సాయి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తారణకొండ సాయిరాం మరియు నాయకులు శ్రీవర్ధన్ రాజ్ కుమార్ సంతోష్ శివ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## సీఎం పర్యటనకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రోటోకాల్ ప్రకారం శంకుస్థాపన/ప్రారంభోత్సవ శిలా ఫలకాలు తయారు చేయాలి**
**సభా వేదిక పై సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలి**
**ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్**




**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్- 30 అక్షరం న్యూస్**
డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డిసెంబర్ 4న జరిగే ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు వేణు,జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ముఖ్యమంత్రి పర్యటన లో సుమారు 9500 మంది అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ ఉంటుందని, సింగరేణి పరిధిలో కూడా నూతనంగా నియమించిన అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హెలీ ప్యాడ్ ఏర్పాటు చేయాలని, ఇక్కడ నుండి బహిరంగ సభ నిర్వహణ స్థలానికి చేరుకునేందుకు ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి కాన్వాయ్ సిద్ధం చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో రోడ్డు భవనాల శాఖ ద్వారా 266 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 66 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు, 10 కోట్లు వెహికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు, 26 కోట్ల నర్సింగ్ కళాశాల, 10 కోట్లు శాతవాహన కళాశాల అకాడమిక్ బ్లాక్ నిర్మాణ పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ ద్వారా సందర్భంగా చేపట్టబోయే నిర్మాణ పనుల వివరాలు హెడ్ ఆఫీస్ నుంచి వెంటనే సేకరించి, ప్రోటోకాల్ ప్రకారం శంకుస్థాపన/ ప్రారంభోత్సవ శిలా ఫలకాలు తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. సీఎం సభా స్థలి వద్ద ఏర్పాటు చేసే స్టాళ్ళను రెవెన్యూ డివిజన్ అధికారి ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం సీఎం వేదిక పైకి చేరుకొని జ్యోతి ప్రజ్వలన చేస్తారని, రాష్ట్ర గేయం వస్తుందని అన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి, మంత్రుల సందేశం ఉంటుందని, తర్వాత ఎంపిక చేసిన 10 మంది అభ్యర్థులకు సీఎం చేతుల మీదుగా నియామక పత్రాల పంపిణీ, స్కిల్ యూనివర్సిటీ తో7 ఏజెన్సీల ఎంఓయూ , డీ.ఈ.ఈ.టి లాంచ్, సీఎం కప్ ఆవిష్కరణ ఉంటాయని అన్నారు. అనంతరం డిప్యూటీ ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి సందేశాలతో కార్యక్రమం ముగుస్తుందని అన్నారు. సభ వేదిక పై ఉండే వి.వి.ఐ.పి లు, వీఐపీలు, ఇతర నాయకులు, ఉన్నతాధికారుల జాబితా ముందుగానే తయారు చేసి పోలీస్ శాఖకు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. సభా వేదిక పై ఉన్న ప్రతి కుర్చిలో ఎవరు కూర్చునేది స్పష్టంగా తెలియజేస్తూ ఏర్పాట్లు చేయాలని అన్నారు. స్కిల్ యూనివర్సిటీకి ఎం.ఓ.యూ లు కుదుర్చుకునే ఏజెన్సీల వివరాలు ముందుగానే తీసుకుని వర్క్ స్టేజ్ పైకి సకాలంలో వచ్చేలా చూడాలని కలెక్టర్ మంథని రెవెన్యూ డివిజన్ అధికారికి సూచించారు. యాంకర్ కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని , సభా వేదిక పై ఏం మాట్లాడాలో వివరాలు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.సభ ప్రాంగణం వద్ద అవసరమైన భారీ కేడ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో రుణమాఫీ ,బోనస్ వచ్చిన రైతులు, మహిళ సంఘాల సభ్యులు సీఎం సభకు వచ్చేలా ఏర్పాట్లు చేయాలని, వీరికి భోజనం బస్సు వద్దనే అందించాలని కలెక్టర్ తెలిపారు. సీఎం కార్యక్రమానికి విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు అందజేయాలని కలెక్టర్ పరిపాలన అధికారికి సూచించారు. సీఎం సభకు వచ్చే ప్రజలు, అభ్యర్థులు, రైతులు వివిధ వర్గాల ప్రజలకు అవసరమైన త్రాగునీరు మజ్జిగ ప్యాకెట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. సీఎం సభ నేపథ్యంలో అధిక సంఖ్యలో వాహనాల పార్కింగ్ కొరకు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్




శంకరపట్నం/ కరీంనగర్/నవంబర్ 30/ అక్షరం న్యూస్..

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల మధ్యాహ్న భోజన వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆదేశాల మేరకు శనివారం ప్రభుత్వ పాఠశాలల బంద్ జరిగింది.ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కనకం సాగర్ శంకరపట్నం మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేయడం జరిగిందని తెలిపారు. సాగర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడాది గడుస్తున్నా విద్యాశాఖ మంత్రిని నియమించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలు,సంక్షేమ హాస్టలు, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతలేని కారణంగా విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ తో అస్వస్థకు గురవుతున్నారన్నారు. రాష్ట్రంలో వరుస ఘటనలతో విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించి,ప్రభుత్వ పాఠశాలలో కమిటీ ఏర్పాటు చేసి వారితో రోజువారిగా ఫుడ్ టెస్ట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కి కారకులైన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులపై పూర్తిస్థాయిలో చర్యలు జరిపి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ముఖ్య మంత్రి దే అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆకాష్,కరుణాకర్, ఆదిత్య,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులకు భంగం కలిగించవద్దు

**-డిప్యూటీ తహసిల్దార్ మల్లేశం.**



శంకరపట్నం/కరీంనగర్/నవంబర్ 30/ అక్షరం న్యూస్...

శంకరపట్నం మండలం మొలంగూరులో శనివారం పౌర హక్కుల దినోత్సవం అధికారులు నిర్వహించారు.ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ మల్లేశం మాట్లాడుతూ పౌరులందరికీ రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందన్నారు.ఒకరు ఇంకొకరిపై వివక్ష చూపితే చట్టారీత్యా నేరం అవుతుందన్నారు.అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షుడు మోరే గణేష్ మాట్లాడుతూ సర్వే నంబర్ 703 లో 16 ఎకరాల భూమి లో గతంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీలకు ఇందిరమ్మ పథకం కింద ఇండ్లను మంజూరు చేసిందన్నారు. కొందరు కబ్జాదారులు ఎకరాల,ఎకరాలకు మాయం చేసి వివిధ పంటలు సాగిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు.ఈ సర్వేలోని భూమిని సమగ్ర విచారణ జరిపించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు ఆ ప్రదేశంలో ఇల్లు కట్టించాలని అధికారులకు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో భాస్కర్,పిహెచ్సి డాక్టర్ శ్రావణ్,ఏఎస్ఐ మొగురం సుధాకర్,ఆర్ఐ బాలకిషన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,జిల్లా ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు గరిగే ప్రభాకర్,తాజా మాజీ వైస్ ఎంపీపీ పులికోట రమేష్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అంతడుపుల సతీష్,మోరే శ్రీనివాస్,కారోబార్ మొగిలి,ఆశా వర్కర్లు,దళిత సంఘ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పై సమీక్ష సమావేశం



చొప్పదండి/ కరీంనగర్, నవంబర్ 30 (అక్షరం న్యూస్ )

చొప్పదండి లోని మండల విద్యాధికారి కార్యాలయంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్ లకు సమావేశం నిర్వహించారు . ఇందులో ఎంఈఓ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సలహాలు సూచనలు చేశారు, విద్యార్థులకు భోజనం వడ్డించకంటే ముందు విద్యార్థుల కమిటీ, ఉపాధ్యాయులు కమిటీ టెస్ట్ చేయాలని తెలియజేశారు, అలాగే యూడైస్ లో విద్యార్థుల నమోదు కార్యక్రమం అలాగే వారి వివరాలు పూర్తిగా నమోదు చేయాలని ,ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే వెంటనే చేసుకోవాలని తెలియజేశారు. అపార్ యొక్క ప్రాముఖ్యత ను వివరించారు.ఇందులో విద్యార్థుల వివరాలు అన్ని సక్రమంగా ఉంటే అపార్ ఐడీ క్రియేట్ చేయాలని తెలియజేశారు.

నేషనల్ అకీవ్మెంట్ సర్వే డిసెంబర్ 4వ తేదీన మన మండలంలోని రెండు పాఠశాలలో (జవహర్ నవోదయ , తెలంగాణా మోడల్ స్కూల్ ) ఆరు, తొమ్మిది తరగతులకు నిర్వహిస్తారు.దానికి సన్నద్ధత కావాలని తెలియజేశారు.విద్యార్థుల యొక్క మార్కులను, వారికి పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని తెలియజేశారు.

ఇట్టి కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది, సిఆర్పిలు పాల్గొన్నారు.

## మీ ఆయువు, ఆరోగ్యం, ఆనందం , ఐశ్వర్యం తల్లి సేవలోనే ఉన్నాయి



వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేసిన జె.ఐ.హెచ్ రామవరం శాఖ మహిళా అధ్యక్షురాలు: నస్రా భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ నవంబర్.30/ అక్షరం న్యూస్బీ ధనవంతులు తమ సంపదలో కొంత భాగం వృద్ధాశ్రాలకు అందించి చేయుతను ఇవ్వాలని జమాఅతే ఇస్లామి హింద్ రామవరం శాఖ మహిళా అధ్యక్షురాలు నస్రా పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెం పట్టణంలోని హెడ్ ఆఫీస్ వద్ద గల వృద్ధాశ్రమాన్ని జమాఅతే ఇస్లామి హింద్ రామవరం శాఖ మహిళా అధ్యక్షురాలు నస్రా జమాఅత్ సభ్యులతో కలిసి సందర్శించి అక్కడి వృద్ధులకు దుప్పనట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నస్రా మాట్లాడుతూ మీ ఆయువు, ఆరోగ్యం, ఆనందం , ఐశ్వర్యం ముసలి తల్లి సేవలోనే ఉన్నాయని మనందరి ప్రవక్త ముహమ్మద్ సల్లేల్లాహు అలైహివ సల్లం బోధనలు మనందరికీ ఆదర్శమని, ధనవంతులు ఇలాంటి వృద్ధాశ్రాలకు చేయుతను ఇవ్వాలని పిలుపునిచ్చారు. వృద్ధుల పట్ల జమాఅతే ఇస్లామి హింద్ తమ సహాయ సహకారాలు అందజేస్తుందని తెలిపారు. అలాంటి వృద్ధులు సేవ చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పర్వీన్ సుల్తానా, షాహెదా, షమీం తదితరులు పాల్గొన్నారు.

## చందర్ నాయక్ ను సన్మానించిన నాయకులు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -30(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా మారుమూల గిరిజన తండాలో జన్మించి చాలా కష్టపడి చదువుకొని డాక్టర్ సీటును సాధించి సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందిస్తూ పేద ప్రజలకు అండదండగా నిలిచిన భూక్య చందర్ నాయక్ సిద్ధిపేట జిల్లా ఐ ఎం ఏ అధ్యక్షులుగా ఎన్నికైన శుభ సందర్భంగా ముస్తాబాద్ కాంగ్రెస్ నాయకులు సిద్దిపేట లోని వారి స్వగృహములో కలిశారు. వారికి శాలువా కప్పి అభినందనలు తెలియజేసారు కలసిన వారిలో . పెద్దిగారి శ్రీనివాస్ ఓరగంటి తిరుపతి లు ఉన్నారు

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని నిరసన

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -30(అక్షరం న్యూస్ )




ముస్తాబాద్ మండల వనరుల కేంద్రంలో విద్యా శాఖ తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో .ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు కోసం పాఠశాల విద్యాశాఖ లోని సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, తక్షణమే పేస్కేల్ అమలు సాధనకై శనివారం రోజున మండల స్థాయిలో బోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జ్ లు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు .. రెగ్యులర్ చేసేంతవరకు తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగుల అందరికీ పేస్కేల్ అమలు, రీ ఎంగేజ్ విధానము తొలగింపు అన్ని ప్రభుత్వ నియామకాలలో వెయిటేజ్ ను కల్పన పి టీ ఐ లకు మిగతా సమగ్ర శిక్ష ఉద్యోగుల వలె 12 నెలల వేతనం చెల్లింపులు జీవిత బీమా, ఆరోగ్య బీమా 10 లక్షలు, పదవి విరమణ బెనిఫిట్స్ కింద 10 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా విద్యా శాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు తుమ్మ రాజేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి గ తమకు ఇచ్చిన రేగులరైజ్ హామీని వెంటనే అమలు చేయాలని అప్పటివరకు మినిమం టైం స్కేల్ వర్తింపచేయలని కోరారు . ఈ నిరసన లో కార్యక్రమం లో సి ఆర్ పి కదిరే పర్శ రాములు గౌడ్, దేవరాజు,రాజు, సాయి కుమార్ లు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీవైఫల్యాలను ప్రజల్లోకి తీసుకె ళ్లాలి



6 గ్యారంటీలు 66మోసాల పేరుతో బిజెపి నిరసన కార్యక్రమం

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాణాల లక్ష్మారెడ్డి

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 30/అక్షరంన్యూస్: కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు బాణాలలక్ష్మారెడ్డిపార్టీనాయ కులను కార్యకర్తలను సూచించారుశనివా రంఎల్లారెడ్డి మండల కేంద్రంలోని భారతీ య జనతా పార్టీ కార్యాలయం వద్ద పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా ఆరు హా మీలు-66 మోసాలు పేరుతో బిజెపి నిర్వ హిస్తున్నటువంటి కార్యక్రమాలకార్యచరణ వివరించారుఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి ని యోజకవర్గంలోనిఅన్ని మండలాలఅధ్యక్షు లు నాయకులు పాల్గొన్నారు రాష్ట్ర ప్రభు త్వం రైతులకువిద్యార్థులకు పించన్ల విష యంలో రాష్ట్ర ప్రజలకు చేస్తున్నటువంటి అన్యాయాలను తీసుకువెళ్లి ప్రజలకు వివ రించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దేవేందర్ బాలకిషన్ అ సెంబ్లీ కన్వీనర్ లింగారావు ఎల్లారెడ్డి అధ్య క్షులు పెద్దడ్ల నర్సింలు మాజీ ఎంపీపీ నక్క గంగాధర్ మండల ప్రధాన కార్యదర్శి నరే ష్ పీకేమాజీ మండల అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డినాగిరెడ్డిపేట్ తాడ్వాయిలింగంపేట్ రా మారెడ్డిపేట్ గాంధారి మండలాల అధ్యక్షు లు పాల్గొన్నారు

## బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన మండల విద్యాధికారి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -30(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలము లోని పోతుగల్ గ్రామంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని శనివారం ముస్తాబాద్ మండల విద్యాధికారి నిమ్మరాజి రెడ్డి తనిఖీ చేశారు. ఇటీవల రాష్ట్రములో ప్రభుత్వ వసతి గృహల్లో విద్యార్థులు ఆహారం తిని అస్వస్థత గురవుతున్న నేపథ్యంలో వంట గది సరుకుల గదిని కూరగాయల నాణ్యతను బోజన సరుకులను పరిశీలించారు అలాగే విద్యార్థులను భోజనం ఎలా ఉంటుందని అనే దానిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారితో కలసి భోజనం చేశారు .విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలన్నారు . అలాగే నేటి నుండి జిల్లా విద్యా శాఖ ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యా సంస్థల్లో ప్రజా పాలన విజయోత్సవాలు కార్యక్రమాలు ఉంటాయి అని ఒక ప్రకటనలో తెలిపారు. నేటి షెడ్యూల్లో భాగంగా మండలంలోని విద్యార్థులకు మండలంలోని విద్యార్థులకు బాలుర ఉన్నత పాఠశాల నందు వ్యాసరచన పోటీలు నిర్వహించబడతాయని ఎంఈఓ తెలిపారు ...

## ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ నివాసంలో సమగ్ర ఇంటింటి సర్వే



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 30/ అక్షరం న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలో భాగంగా హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు, ఎంఐఎం అగ్రనేత అసదుద్దీన్ ఓవైసీ నివాసంలో రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు సర్వేను నిర్వహించారు. ఈ మేరకు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీని ఎన్యుమరేటర్లు అడిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్యుమరేటర్లు అడిగిన వివరాలను ఎంపీ వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ రవికుమార్, ఎన్యుమరేటర్ సూపర్ వైజర్ ఉపేందర్, ఎన్యుమరేటర్ల మాధవి తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలను కాల్చొద్దని టీడీఎఫ్ జై కిసాన్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -30(అక్షరం న్యూస్ )

రైతులు తమ పంట పొలాల్లో వరి కోయలను కాల్చద్దు అని టీ డీ ఎఫ్ జై కిసాన్ ఆధ్వర్యంలో బంధన్ కల్ గ్రామం లోని రైతు వేదిక వద్ద అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా టీ డీ ఎఫ్ ప్రెసిడెంట్ మట్ట రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వరి కొయ్యలకు కాల్చడం ద్వారా భూసారం కోల్పోతుందిఅని,

వరికొయ్యలను కాల్చితే నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమిసారాన్ని కోల్పోతుందిఅని,. ముఖ్యంగా నత్రజని, ఫాస్ఫరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుందిఅన్నారు . పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు, రైతుమిత్ర పురుగులు నశిస్తాయి. దీంతో పంట దిగుబడి సరిగా రాదు. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయిఅని,. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయిఅని . పొలాల్లో తిరిగే పాములు, ఉడుములు, నెమళ్లు, తొండలు ఇలా అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉందన్నారు .దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందిఅని . పొలాల గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కాలిపోవడంతో పర్యావరణానికి హాని కలుగుతుంది రైతుల కు అవగాహనా కల్పించారు. అనంతరం రైతులకు సింగల్ సూపర్ ఫాస్పేట్, వేస్ట్ డీకంపోజర్ కిట్లను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిఎఫ్ ప్రెసిడెంట్ మట్ట రాజేశ్వర్ రెడ్డి, రాజిరెడ్డి, నరేష్, వ్యవసాయ అధికారిని అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి, రాంరెడ్డి మాజీ సర్పంచ్ కలకొండ కిషన్ రావు, రైతులు పాల్గొన్నారు



# గత ప్రభుత్వం చేసిన పొరపాట్లే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది

- ప్రభుత్వం మారిన ప్రజల రాతలు మారలే
- సానిటేషన్ చేయకపోవడం వల్ల వార్డులన్నీ మురికి కూపములా మారిన సిరిసిల్ల
- సిరిసిల్ల మున్సిపల్ బిజెపి కౌన్సిలర్ బోల్గం నాగరాజు గౌడ్



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ నవంబర్ 30 (అక్షరం న్యూస్): సిరిసిల్ల మున్సిపాలిటీ లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పొరపాట్లే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని ప్రభుత్వ మారిన ప్రజల రాతలు మారలేదని సిరిసిల్ల మున్సిపల్ పదవ వార్డు చిన్న బోనాల బిజెపి కౌన్సిలర్ బోల్గం నాగరాజు గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ జనరల్ బాడీ సమావేశం అనంతరం మాట్లాడుతూ మా పదో వార్డులో గల వివిధ సమస్యలపై మున్సిపల్ దృష్టికి తేవడం తో పాటు సిరిసిల్ల మున్సిపాలిటీ లోని పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు ఉందని విమర్శించారు. సానిటేషన్ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ సరైన విధంగా సానిటేషన్ చేయకపోవడం వల్ల వార్డులన్నీ మురికి కూపంలా తయారయిందని తీవ్రమైన దోమలతో సిరిసిల్ల ప్రజలు ఇబ్బంది పడుతుంటే సానిటషన్ ఎస్సై అంటి ముట్టినట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. విలీన గ్రామాలలో ఆస్తులు రిజిస్ట్రేషన్ కు సంబంధించి రివిజనల్ నకల్, అదేవిధంగా ముటేషన్ సమస్య ఇంకా మా విలీన గ్రామలను వేధిస్తూనే ఉందని అన్నారు. దీనిపై గ్రామపంచాయతీలో ఉన్నా సమస్యలు పరిష్కరించాల్సింది పోయి ఇంకా కొత్త సమస్యలు తెచ్చి ప్రజల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ టాక్స్ లను ప్రజల ముక్కు పిండి వసూలు చేసే పనులపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలు తీర్చడంపై లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని నెలలు తరబడి మున్సిపల్ సిబ్బందికి జీతాలు లేక ఇబ్బంది పడుతుంటే ఇంతవరకు దీనిపై స్పందించిన పాపానా పోలేదని దుయ్యబట్టారు. విధి దీపాలు, మురుగునీటి కాలువలు, చెత్త సేకరణ సీసీ రోడ్లు, మంచినీటి సరఫరా ఇలా చెప్పుకుంటూ పోతే సిరిసిల్ల మున్సిపాలిటీ సమస్యల వలయంలో చిక్కుకుందని అన్నారు. లక్షల కొద్ది నిధులు వస్తున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉందని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తున్న క్రమంలో అమృత 2.0 లో భాగంగా సిరిసిల్ల మున్సిపాలిటీకి 104 కోట్ల రూపాయలు కేటాయిస్తూ మంచినీటిసదుపాయం, సీవరేజ్ మెయింటెనెన్స్ కోసం నిధులు కేటాయించిందని గత ప్రభుత్వం చేసినటువంటి తప్పిదాలు మళ్లీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చేస్తుందని మండిపడ్డారు. అభివృద్ధి విషయంలో సరిగా స్పందించకపోగా ఒకరిపై మరొకరు రాజకీయ విమర్శలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని అన్నారు. కావున సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా పనిచేసి అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.

## 12వ వార్డులో 100 కె.వి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

**ఎమ్మెల్యే చొరవతో తీరనున్న కాలనీవాసు ల విద్యుత్ లోవోల్టేజ్ సమస్య**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 30/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధి లోని 12 వవార్డ్ లోని హౌసింగ్ బోర్డ్ కాలనీ గూడెం నీలకంఠేశ్వర కాలనీ వాసులు గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్తులోవోల్టేజ్ సమస్యతో ఇబ్బందులనుఎదుర్కొంటున్నా రు కాలనీవాసులు ఇట్టి విషయంపై వార్డ్ కౌ న్సిలర్ నీలకంఠంనుసంప్రదించారుఆయన ఇట్టి విషయాన్ని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీ కాంత్ తో కలిసి ఎమ్మెల్యే మదన్ మోహన్ కు వివరించగా వెంటనే స్పందించిన ఎమ్మె ల్యే అవసరమైన ట్రాన్స్ఫార్మర్ తో పాటు వి ద్యుత్ స్తంభాలను ఏర్పాటుచేసి లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శనివారం విద్యు త్ అధికారులు100కెవి ట్రాన్స్ఫార్మర్ ను ఏ ర్పాటు చేయడంకోసం అవసరమైన విద్యు త్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు నూత న ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో తమ లోఓల్టే జ్ సమస్య తీరనుండడంతో కాలనీవాసు లు ఎమ్మెల్యే మదన్ మోహన్ తో పాటు వా ర్డ్ కౌన్సిలర్ మున్సిపల్ చైర్మన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పద్మశ్రీకాంత్ వార్డ్ కౌన్సి లర్ నీలకంఠం విద్యాసాగర్ గాదె తిరుపతి పోచయ్య తదితరులు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

## నేడు ప్రజా విజయోత్సవ సాంస్కృతిక ప్రత్యేక కార్యక్రమం.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం రూరల్ టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో అంతడుపుల నాగరాజు సారథ్యంలో సాయంత్రం 6.00 గంటల నుండి

ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 30 (అక్షరంన్యూస్)

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలలో భాగంగా నేడు (ఆదివారం) ఖమ్మం రూరల్ నాయుడుపేట చౌరస్తా వద్ద గల టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో సాయంత్రం 6.00 గంటల నుండి అంతడుపుల నాగరాజు బృందంచే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించ బడుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## వట్టినాగులపల్లిలో దళితుల భూములకు రక్షణ కరువు



– కాపాడాలని తహశీల్దార్ ను కోరిన స్థానికులు

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 30/ అక్షరం న్యూస్ : గండిపేట్ మండల పరిధిలోని వట్టినాగులపల్లిలో దళితుల భూములకు రక్షణ కరువైందని, దళితుల భూముల జోలికి ఎవరూ రాకుండా చర్యలుతీసుకోవాలని మండల తహశీల్దార్ ను స్థానిక దళితులు కోరారు. ఈ మేరకు తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వట్టినాగులపల్లిలో గత 70 సంవత్సరాల నుంచి సర్వే నెంబర్ 132/1 భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. తాము మూడు తరాలుగా ఈ భూమిలో సాగు చేసుకుంటున్నామని, కానీ ఈ భూమిని ఉమ్మడి రాష్ట్రంలో హౌసింగ్ బోర్డు సొసైటీకి అప్పజెప్పారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ బోర్డు వారు దళితుల భూమి సర్వే కోసం వస్తే గ్రామస్థులు వెనక్కు పంపామని గుర్తు చేశారు. కానీ దళితుల భూమి జోలికి వస్తే దళితులం కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేయడానికి అయినా వెనుకాడబోమని హెచ్చరించారు. దళితుల భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మైలారం ప్రదీప్ కుమార్, స్థానికులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి రామగుండంలో ఈ నెలలో నో రిటైర్మెంట్

జ్యోతి నగర్ ఎన్ టి పి సి నవంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గత మూడు సంవత్సరాలుగా ప్రతినెల ఎన్టిపిసి రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్లో ఉద్యోగుల పదవీ విరమణ పరంపర కొనసాగుతూనే ఉంది. ఎన్టిపిసి లో పనిచేస్తూ 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కార్మికులు అధికారులకు పదవీ విరమణ ప్రతి నెల చివరి రోజు ఉంటుంది. ఆరోజు ఎంతమంది ఉంటే అంత మందికి యాజమాన్యం ఘనంగా సత్కరిస్తూ వారికి వారి కుటుంబ సభ్యులకు వీడ్కోలు పలుకుతుంది. పార్కులో మొక్కలు నాటిస్తూ ఉంటారు. పనిచేసే డిపార్ట్మెంట్లలో కార్మికులు అధికారులు కాంట్రాక్టు కార్మికులు కూడా శాలువాలు కప్పి సత్కరిస్తూ ఉంటారు. ఉద్యోగులకు గజమాలలు శాలువాలు సన్మాన పత్రాలు తో వీడ్కోలు పలుకుతూ ఉంటారు. అంతేకాకుండా పదవి విరమణ పొందిన ఉద్యోగులు అధికారులు తమ కుటుంబ సభ్యులకు బంధువులకు తోటి ఉద్యోగులకు లంచ్ ఏర్పాటు చేస్తున్నారు. ఇదో ఆనవాయితీగా మారిపోయింది.ప్రతి నెల ముగ్గురు నుంచి దాదాపు 16 మంది వరకు పదవి విరమణ పొందిన నెలలు ఉన్నాయి. అయితే ఈ నవంబర్ నెల చివరిలో ఏ ఉద్యోగి పదవీ విరమణ పొందకపోవడం విశేషం

## శ్రీ వెంకటేశ్వర కాలనీలలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- కాలనీ అధ్యక్షుడు ఉపేంద్రనాథ్ రెడ్డి**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 30/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ కాలనీ అధ్యక్షుడు ఉపేంద్రనాథ్ రెడ్డి కోరారు. ఈ మేరకు కాలనీవాసులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ వెంకటేశ్వర కాలనీ సర్వే నెంబర్ 22/పి, 23, 24, 25, 26, క్లాసిక్ ఎన్ క్లేవ్, పుప్పాల్ గూడ ప్రాంతాల్లో రోడ్డు ఆక్రమణ, పార్కులు, సెప్టిక్ ట్యాంకులు, కమ్యూనిటీ హాళ్లపై అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు. ప్రధానంగా 60 ఫీట్ల వెడల్పు రోడ్డు, 30 ఫీట్ల క్లాసిక్ ఎన్ క్లేవ్ రోడ్డు అక్రమంగా ఆక్రమణలకు గురైందని తెలిపారు. ఈ ప్రాంతం హైటెన్షన్ లైన్ జోన్‌లో ఉందని, ఇది నిర్మాణ కార్యకలాపాలకు అనుమతించని ప్రాంతమన్నారు. దీంతో పాటు ఈ ప్రాంతం గ్రీన్ గ్రోత్ కారిడార్ గా కూడా పరిణామవంతమైన ప్రాంతమని పేర్కొన్నారు. ఇది పర్యా వరణ పరిరక్షణ, హోవాదారితనాన్ని ప్రోత్సహించే అంశమని మండిపడ్డారు. ప్రస్తుతం న్యూ ఫ్రైడ్ మోటార్స్ అనే వ్యాపారం తాత్కాలిక షెడ్‌ను నిర్మించి, రోడ్డు ఆక్రమణలను ప్రోత్సహిస్తోందన్నారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల కాలనీ వాసులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. కాలనీలోని రోడ్డు ఆక్రమణ కారణంగా, గోల్డెన్ టెంపుల్‌కు సమీప మార్గం మూసుకుపోయిందన్నారు. ఇది ప్రజల రవాణాకు తీవ్ర అంతరాయం కలిగిస్తోందన్నారు. తక్షణమే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని రోడ్డు ఆక్రమణలను తొలగించాలన్నారు. 60 ఫీట్ల రోడ్డు, 30 ఫీట్ల రోడ్డు యథావిధిగా తెరచి, గోల్డెన్ టెంపుల్‌కు సమీప మార్గం సులభంగా అందుబాటులో ఉండేలా చేయాలన్నారు. హైటెన్షన్ లైన్ ప్రాంతం, గ్రీన్ కారిడార్ల పరిరక్షణకు సంబంధించి ఎలాంటి నిర్మాణాలకు అనుమతి ఇవ్వకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టిక్ ట్యాంకులు, పార్కులు, కమ్యూనిటీ హాళ్ల, సెప్టిక్ ట్యాంకుల వంటి సామాజిక ప్రాంగణాలను ఆక్రమ ణల నుంచి రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. మణికొండ మున్సిపాలిటీ, హెచ్ ఎండీఏ కమిషనర్, హైడ్రా కమిషనర్ లు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సందీప్, జస్వంత్, అష్రఫ్ అహ్సన్, నాగరాజు, మల్లికార్జున రెడ్డి, స్వప్న, సుజాత, రాధిక, పరిజాత, అనిత, నరసింహ రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజులపాటు ఖమ్మం జిల్లాలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పర్యటన...



**డిసెంబర్ 1న ఖమ్మం, కల్లూరు లో ప్రైవేటు కార్యక్రమాలకు హాజరు..**

**డిసెంబర్ 2న రఘునాధపాలెం మండలంలోసీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు..**

**డిసెంబర్ 3న ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో సీసీ రోడ్డు, రైతు బజార్ నిర్మాణ పనులకు శంకుస్థాపన..**

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 30( అక్షరంన్యూస్)**

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు డిసెంబర్ 1 నుండి 3 వరకు మూడు రోజులపాటు ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు.**

డిసెంబర్ 1న ఉదయం 7-30 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 10-30 గంటలకు ఖమ్మం చేరుకొని చెరుకూరి గార్డెన్స్, మధ్యాహ్నం 12.00 గంటలకు కల్లూరు, రాత్రి 9.00 గంటలకు ఖమ్మం పంపింగ్ వెల్ రోడ్డులో ప్రైవేట్ కార్యక్రమాలలో పాల్గొంటారు.డిసెంబర్ 2న ఉదయం 9-30 గంటలకు రఘునాధపాలెం మండలం శివాయిగూడెం, 10.00 గంటలకు ఉదయ్ నగర్, 10-30 గంటలకు మంచుకొండ గ్రామాలలో పర్యటించి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.డిసెంబర్ -3న ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి డివిజన్-8, వైయస్సార్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, డివిజన్-44, శ్రీరామ్ నగర్ లో రైతు బజార్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

## విద్యార్థులకు పాటిఫైడ్ బియ్యాన్ని రద్దు చేయాలి

మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 30/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో పాటిఫైడ్ బియ్యాన్ని రద్దు చేయాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర నాయకులు వనంపల్లి జైపాల్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ గురుకుల, ప్రైమరీ, జిల్లా పరిషత్, పాఠశాలల్లో బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. నారాయణపేట జిల్లా మాగనూరులో జరిగిన రాష్ట్ర, కేంద్రం నుండి పరిశీలించడానికి ఆ గ్రామానికి వెళ్లడం జరిగిందన్నారు. తాము పరిశీలించిన దాంట్లో ప్రభుత్వం పాటి ఫైడ్ అనే రకం బియ్యంను పోషక ఆహారమని, ప్రభుత్వం ఇచ్చే బియ్యంలో కలిపి వండాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చి బియ్యంలో కలిపి వండిస్తున్నారన్నారు. పాటి ఫైడ్ బియ్యం నీళ్లల్లో పోస్తే పైకి తేలుతున్నాయన్నారు. ఈ యొక్క బియ్యం తొందరగా ఉడకవని, ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం తొందరగా ఉడుకుతవి కాబట్టి పాటి ఫైడ్ బియ్యం ఉడకకుండా పలుకుగా ఉండడంతో పిల్లలకు జీర్ణం కాకుండా కడుపు ఉబ్బడం, వాంతులు కావడంతో పిల్లలు ఆరోగ్యాలకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు గుర్తించి పాటి ఫైడ్ బియ్యాన్ని వండకుండా విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలకు మధ్యాహ్న భోజన కార్మికుల నిర్లక్ష్యమని బలి పశువులను చేస్తున్నారన్నారు. నారాయణపేట జిల్లా మాగనూరు మండలంలో మధ్యాహ్న భోజనము కార్మికులను 23 సంవత్సరాలుగా పని చేసిన కార్మికులను తొలగించడం జరిగిందన్నారు. కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

## 10వ తరగతి పరీక్షలో మెరుగైన ఫలితాలు

**సాధించాలి..... జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి**

రాజేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించిన జిల్లా ఉపాధి అధికారిణి

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 30( అక్షరంన్యూస్)

10వ తరగతి విద్యార్థులు పరీక్షలపై శ్రద్ధ పెట్టి మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి సూచించారు.

శనివారం జిల్లా ఉపాధి అధికారిణి స్థానిక రాజేంద్రనగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. వారిని పరిచయం చేసుకొని లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా లిజిల్లా ఉపాధి అధికారిలి విద్యార్థులు వారి లక్ష్య సాధనకి కావలసిన లక్షణాలు, ఎంత సమయం పడుతుంది, ఎంతగా శ్రమించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులంతా మరో మూడు నెలల్లో రాబోతున్న వార్షిక పరీక్షలపై శ్రద్ధ పెట్టి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెడ్మాస్టర్ ఎస్.కే. సోందు, ఉపాధి కార్యాలయం యంగ్ ప్రొఫెషనల్ బి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 107.32 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి..... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



గ్రామీణ ప్రాంతంలో 108.36 శాతం...

పట్టణ ప్రాంతంలో 104.26 శాతం..

సర్వే చేసిన ఎన్యుమరేటర్ల ఆధ్వర్యంలో డేటా ఎంట్రీ..

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 30 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలో శుక్రవారం తో సమగ్ర ఇంటింటి

కుటుంబ సర్వే పూర్తయిందని, జిల్లాలో 107.32 శాతం సర్వే జరిపినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రామీణ ప్రాంతంలో 3 లక్షల 51 వేల 238 ఇళ్లకు గాను 3 లక్షల 80 వేల 616 ఇళ్లు సర్వే చేసి 108.36 శాతం పూర్తి చేసినట్లు, అలాగే పట్టణ ప్రాంతలో ఒక లక్ష 20 వేల 231 ఇళ్లకు గాను ఒక లక్ష 25 వేల 354 ఇళ్లు సర్వే చేసి 104.26 శాతం సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు.ఖమ్మం జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కలిపి 4 లక్షల 71 వేల 469 హౌస్ లిస్టింగ్ చేసి మొత్తం 5 లక్షల 5 వేల 970 ఇండ్ల సర్వే చేసి 107.32 శాతం సర్వే పూర్తి చేయడం జరిగిందని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసే ప్రక్రియ జరుగుతున్నట్లు, జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 70 శాతం వరకు వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయడం జరిగిందని అన్నారు. సర్వే చేసిన ఎన్యుమరేటర్ల ఆధ్వర్యంలో డేటా ఎంట్రీ ప్రక్రియ జరుగుతుందని, సర్వే చేసిన ఎన్యుమరేటర్ పక్కన ఉండి ఆ వివరాలను ఆన్ లైన్ లో డేటా ఎంట్రీ ఆపరేటర్ చే నమోదు చేయిస్తున్నారని, ఎటువంటి పొరపాట్లు లేకుండా డేటా ఎంట్రీ ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మేయర్ లత ప్రేమ్ గౌడ్ , డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి - ఒంటెద్దు పోకడలు మానుకోవాలి : ఆర్.నాగరాజు



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 30/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేయర్ లతా ప్రేమ్ గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డిలు తీరు అభ్యంతరకరమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆర్. నాగరాజు మండిపడ్డారు. వారి పంతం నెగ్గించుకునేందుకు యత్నించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. కౌన్సిల్ సమావేశంలో మేయర్ లతాప్రేమ గౌడ్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి ఒంటెద్దు పోకడలు పోవడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి సమావేశమయ్యే కౌన్సిల్‌లో కేవలం తమ పంతం నెగ్గించుకోవాలనే ఆలోచన ఎంత వరకు సరైందని ప్రశ్నించారు. కార్పొరేటర్ వ్యతిరేకించిన బిల్లులు ఎలా ఆమోదం పొందుతాయని ప్రశ్నించారు. కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు వార్డులో సమస్యల గురించి వివరించిన సమయం బడ్జెట్ కేటాయించాలని కోరగా డిప్యూటీ మేయర్ వ్యతిరేకించడం తగదని, కార్పోరేషన్ అభివృద్ధికి అందరూ సమన్వయం చేసుకొని పని చేయాలని సూచించారు. ఇలా కార్పోరేషన్ ప్రతిష్టకు భంగం కలిగేలా ప్రవర్తించడం మానుకోవాలని అన్నారు.

## తల్లాడ రైతు వేదికలోసీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని లైవ్ ప్రోగ్రాం ద్వారా వీక్షిస్తున్న.

**రైతులు సోదరులు.. కాంగ్రెస్ పార్టీ నాయకులు.. అధికారులు..**



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 30 (అక్షరంన్యూస్)తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి

సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా

మహబూబ్ నగర్ జిల్లాలో ప్రతిష్టాత్మంగా లక్షమంది రైతుల మధ్య రైతు పండుగ సదస్సులో

రైతు పండగ ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , రాష్ట్ర వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరావు ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులు మంత్రులు పాల్గొన్నారు. తల్లాడ రైతు వేదిక నందు ఈ కార్యక్రమాన్ని లైవ్ లో రైతు వేదికల ద్వారా రైతులు వీక్షించటానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. తల్లాడ రైతు వేదిక లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు ఈ యొక్క కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది. ఈ కార్య్రమంలో తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్, మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు దగ్గుల రగుపతి రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటిక కిరణ్ కుమార్, సొసైటీ చైర్మన్లు దిరిశాల నరసింహారావు, తూము వీరభద్రరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధిసాగర్,

మారెళ్ళ మల్లికార్జున్, గణేష్ ల రవి, తాళ్ల జోసెఫ్, రామ అప్పారావు, ఏఈఓ లు, రైతులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలని వెంటనే అమలు చేయాలి..




రెగ్యులర్ చేసేంతవరకు తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగులందరికి పేస్కేల్ అమలు చేయాలి...

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం డిమాండ్...

సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 30 / అక్షరం న్యూస్

సమగ్ర శిక్ష ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ చేయడంతో పాటు పేస్కేలు అమలు చేయాలని రాష్ట్ర సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపు మేరకు శనివారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల వనరుల కేంద్రంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేసినటువంటి మండల స్థాయి నిరసన దీక్షలో ఉద్యోగులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత సంవత్సరం సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్న సందర్భంగా శిబిరానికి అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి మద్దతు తెలిపారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే నెల రోజుల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామన్నారన్నారు. ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి అప్పుడు ఇచ్చిన హామీ అమలు కోసం పాఠశాల విద్యాశాఖలోని సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, తక్షణమే పేస్కేల్ అమలు చేయాలనీ కోరుతూ ఈ రోజున మండల స్థాయిలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినదని తెలిపారు. అనంతరం వారు వారి ముఖ్యమైన డిమాండ్లను వివరించారు. ముఖ్యమైన డిమాండ్లలో 1) రెగ్యులర్ చేసేంతవరకు తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగులందరికి పేస్కేల్ అమలు చేయాలి.2) రీ ఎంగేజ్ విధానాన్ని తొలగించాలి.3) అన్ని ప్రభుత్వ నియామకాలలో వెయిటేజ్ ను కల్పించాలి.4) పిటిఐ లకు మిగతా సమగ్ర శిక్ష ఉద్యోగుల వలె 12 నెలల వేతనం చెల్లించాలి.5) జీవిత బీమా, ఆరోగ్య బీమా 10 లక్షలు, పదవి విరమణ బెనిఫిట్స్ కింద 10 లక్షలు అందించాలని తెలిపారు. ఈ రోజు నిర్వహించిన నరసన కార్యక్రమంలో మండల స్థాయిలో కంప్యూటర్ ఆపరేటర్

సి.ప్రశాంత్, సి ఆర్ పి లు ఎం. అశోక్, ఎం. సంగమేశ్వర్, సి హెచ్. విజయ్ కుమార్,పి.శంకర్, విమల రెడ్డి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## విద్యార్థులు మరణిస్తుంటే లిలిస్పందించకుండా విజయోత్సవాలా??





సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 30 / అక్షరం న్యూస్

బిసాంఘిక సంక్షేమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల మరణాలపై ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని,సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ధర్మ స్టూడెంట్ యూనియన్- డి ఎస్ యు" సంగారెడ్డి డిమాండ్ జిల్లా నాయకులు అఖిల్, శ్యాన్ మైకేల్ రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాల్లో,సంక్షేమ హాస్టల్లో అన్నం తిని మరణిస్తున్నది ప్రపంచంలో ఎక్కడా లేదని తెలంగాణా లోనే అత్యధికం అని,నారాయణపేట జిల్లాలో కలుషిత ఆహారం తిని,సంగారెడ్డి,నల్గొండ జిల్లాలో విద్యార్థులు పాముకాటుకు గురై ఆదిలాబాద్ జిల్లాలో జిల్లా పరిషత్ స్కూల్లో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురై, మరణిస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం విద్యార్థుల మరణాల పట్ల స్పందించకుండా విజయోత్సవాలు జరపడం సిగ్గుచేటని ఇది విద్యార్థుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని, ఆదిలాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని 4 రోజులుగా మృత్యువుతో పోరాడి నిన్న మరణించిన శైలజ మృతిపై ప్రభుత్వం స్పందించి వారి కుటుంబానికి న్యాయం చేయాలని అన్నారు

## హైలేవల్ బ్రిడ్జి నిర్మాణం శంకుస్థాపన ప్రారంభోత్సవంలో యంపి సురేష్ కుమార్ షేట్కర్



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 30 / అక్షరం న్యూస్

ఝరాసంగం మండల పరిధిలోని ప్యారవరం గ్రామంలో హైలేవల్ బ్రిడ్జి నిర్మాణం శంకుస్థాపన ప్రారంభించిన యంపి సురేష్ కుమార్ షేట్కర్ వారు మాట్లాడుతూ వర్ష కాలం వర్షాలు పడిన ప్రతిసారి వాగులు వంకలు రావటంవల్ల ఝరాసంగం మండలం ప్యారవరం గ్రామ ప్రజలకు రాకపోకలు ఎంతో ఇబ్బంధిగా వుండేది అట్టి తరుణంలో తెలంగాణ ప్రభుత్వం ప్యారవరం గ్రామానికి హాయ్ లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోరకు 3 కోట్ల రూపాయలు మంజూరు చెయ్యడం జరిగిందన్నారు ఝరాసంగం మండల కేంద్రంలో మహిళా క్యాంటీన్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి మాజీ మంత్రివర్యులు చంద్రశేఖర్ సీనియర్ టీజీఐడిసి మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతరావు పటేల్ మరియు జహీరాబాద్ నియోజకవర్గ వివిధ మండల ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల పెద్దలు,అధికారులు అనాధికారులు,వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు, క్యాంటీన్ మహిళలు పాల్గొన్నారు.

## ఆదివారం రోజు ' మాలల ' సింహ గర్జన విజయవంతం చేయాలి



సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్30 / అక్షరం న్యూస్

ఆదివారం రోజు హైదరాబాద్ మహానగరంలో పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే మాలల సింహ గర్జన సభను రాష్ట్రవ్యాప్తంగా మాలలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని జహీరాబాద్ మాల మహానాడు డివిజన్ ప్రధాన కార్యదర్శి వడ్డీ ధనరాజ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల సింహగర్జన సభకు రాష్ట్రవ్యాప్తంగా మాలలు కదిలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.హాలో మాల చలో హైదరాబాద్ నినాదంతో మాలలు అంతా హైదరాబాద్ కు తరలిరావాలని కోరారు.రాష్ట్రంలో రెండో అతిపెద్ద కుల జనాభా మాలలదేనని, 30లక్షలు మంది మాలలు ఉన్నారన్నారు. మాలల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణకు మాలలు రాజకీయాలకు అతీతంగా సింహగర్జన సభకు హాజరుకావాలని కోరారు.

## ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 30 /అక్షరం న్యూస్

మండల కేంద్రంలోని బర్దిపూర్ రైతు వేదికలో

మహబూబ్‌నగర్ జిల్లాలో నవంబర్ 28 నుండి 30వ తేదీ వరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు భాగంగా రైతు పండగను శనివారము తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరియు మంత్రివర్యులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులను ఉద్దేచించి ప్రసంగించడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బర్దిపూర్ రైతు వేదికలో వీక్షించడం జరిగింది,ఇందులో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ పాల్గొనడం జరిగింది,వ్యవసాయం,ఉద్యానవన పశుసంవర్ధక మరియు మత్స్య పరిశ్రమలలో ఆవిష్కరణలపై శిక్షణలు మరియు వర్క్‌షాప్‌లు మరియు వ్యవసాయ యాంత్రీకరణ వంటి ప్రభుత్వ పథకాలు, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు, పురుగుమందులు లేని సాగులు మొదలైనవి. మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులు మరియు విజయ గాథల గురించి వీడియోలు. పచ్చిరొట్ట ఎరువు, మట్టి నమూనాల సేకరణ, విత్తన శుద్ధి, కలుపు నిర్వహణ, జీరో టిల్లేజ్ మొక్కజొన్న, వరి ఎండు ప్రత్యక్ష విత్తనాలు, వరి, మొక్కజొన్న, పత్తి మరియు వేరుశనగపై ప్లానర్ రక్షణ,గడ్డిని కాల్చడం మరియు రైతు విజయ గాథలను గురించి వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, సహాయ వ్యవసాయ సంచాలకులు బిక్షపతి, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, వినోద్, మరియు ఉద్యానవన శాఖ అధికారులు సునీత పండరి పశు సంవర్దన శాఖ హర్షవర్ధన్ ఏ ఈ ఓ లు మరియు ప్రజా ప్రతినిధులు నాయకులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు...

## యన్.గిరిధర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్..

లిడా??సిద్ధం.ఉజ్వల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులులి

సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 30 / అక్షరం న్యూస్

జహిరాబాద్ టౌన్ ఆదర్శ నగర్ కాలనీ గెస్ట్ హౌస్ లో జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారని ప్రజలకు ప్రతి సమస్య పరిష్కరిస్తామని. కావున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రజా ప్రతినిధులు,మాజీ జెడ్పీటీసీలు,మాజీ



యంపిపి లు,మాజీ యంపిటిసి లు తాజా మాజీ సర్పంచ్ లు,మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూత్ కాంగ్రెస్,ఎన్.యస్.యూఐ నాయకులు కార్యకర్తలు హాజరుకాగలరు. కోరడం జరిగింది ప్రజలను ఇబ్బంది పడకుండా సమస్యలను పరిష్కరించాలని ప్రతి బీద కుటుంబాలను సహకరిస్తున్న సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి ప్రజా నాయకులు ఉజ్వల్ రెడ్డి పార్టీ నాయకులను కోరారు.

## పెద్దపల్లి యువశక్తి సభలో సింగరేణిలో కొత్తగా ఎంపికైన ఇంజనీర్లకు నియామక పత్రాలు

జ్యోతినగర్ ఎన్టిపిసి నవంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఈనెల 4న పెద్దపల్లి లో జరిగే యువశక్తి సభలో 9, 000 మంది నిరుద్యోగులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందజేయనున్నారు. అందులో భాగంగా సింగరేణిలో ఇటీవల పరీక్షలు రాసి ఎంపికైన సుమారు 500 మంది అధికారులుగా ఎంపికైన నిరుద్యోగులకు నియామక పత్రాలు జారీ చేయనున్నారు ఈ పత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకుంటున్నారని సమాచారం సింగరేణి సంస్థ నుంచి అభ్యర్థులకు అందింది. దీంతో పెద్ద ఎత్తున ఎగ్జిక్యూటివ్ ట్రైని నియామక పత్రాలు జారీ కానున్నాయి. రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కూడా ఈ విషయాన్ని వెల్లడించారు. దీంతో నిరుద్యోగ అభ్యర్థుల్లో సంతోషం వెల్లి విరుస్తోంది. నిరుద్యోగుల గుర్తించి వెంట వెంటనే ఉద్యోగాలు ఇస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్ల నిరుద్యోగుల్లో ఆశావాహ దృక్పథం ఏర్పడు తోంది. కాగా సింగరేణి లో కొత్తగా ఉద్యోగం సంపాదించిన వారిలో యువతులు ఉండడం విశేషం.

## మల్లన్న ఆలయంలో వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 30 (అక్షరం న్యూస్) పెద్దపల్లి మాజీ ఎంపీ ప్రస్తుత చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలను ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో వివేక్ వెంకట స్వామి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు అర్చనలు చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా అల్లం సతీష్ మాట్లాడుతూ వివేక్ వెంకటస్వామి అంటే ఓదెల మండలంలో ఒక ప్రత్యేకమైనటువంటి ఆదరణ ఉందని తప్పకుండా ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోని ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని అదేవిధంగా అలుపెరుగని ప్రజాసేవలో పనిచేస్తున్న వివేక్ వెంకటస్వామి కుటుంబం అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ పేద ప్రజల పెన్నిధి వివేక్ వెంకటస్వామి అన్నారు అదేవిధంగా వివేక్ వెంకటస్వామి బాటలోనే తనయుడు యువ నాయకుడు ఎంపీ వంశీకృష్ణ ప్రత్యేక దృష్టి సారించి ఆలయాన్ని అభివృద్ధి పరచే విధంగా చర్యలు చేపడతాడని కోరుకుంటూ మండల అభివృద్ధికి తోడ్పడాలని అన్నారుఈ కార్యక్రమంలో పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్,పల్కల సాగర్ రెడ్డి,లక్ష్మారెడ్డి,మనీష్,శేఖర్,చంద్రయ్య,పవన్,తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయంలో వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు





ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 30 (అక్షరం న్యూస్) పెద్దపల్లి మాజీ ఎంపీ ప్రస్తుత చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలను ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో వివేక్ వెంకట స్వామి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు అర్చనలు చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా అల్లం సతీష్ మాట్లాడుతూ వివేక్ వెంకటస్వామి అంటే ఓదెల మండలంలో ఒక ప్రత్యేకమైనటువంటి ఆదరణ ఉందని తప్పకుండా ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోని ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని అదేవిధంగా అలుపెరుగని ప్రజాసేవలో పనిచేస్తున్న వివేక్ వెంకటస్వామి కుటుంబం అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ పేద ప్రజల పెన్నిధి వివేక్ వెంకటస్వామి అన్నారు అదేవిధంగా వివేక్ వెంకటస్వామి బాటలోనే తనయుడు యువ నాయకుడు ఎంపీ వంశీకృష్ణ ప్రత్యేక దృష్టి సారించి ఆలయాన్ని అభివృద్ధి పరచే విధంగా చర్యలు చేపడతాడని కోరుకుంటూ మండల అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు ఈ కార్యక్రమంలో పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్,పల్కల సాగర్ రెడ్డి,లక్ష్మారెడ్డి, మనీష్,శేఖర్,చంద్రయ్య, పవన్,తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయంలో వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు

ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 30(అక్షరం న్యూస్) పెద్దపల్లి మాజీ ఎంపీ ప్రస్తుత చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలను ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో వివేక్ వెంకట స్వామి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు అర్చనలు చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా అల్లం సతీష్ మాట్లాడుతూ వివేక్ వెంకటస్వామి అంటే ఓదెల మండలంలో ఒక ప్రత్యేకమైనటువంటి ఆదరణ ఉందని తప్పకుండా ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోని ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని అదేవిధంగా అలుపెరుగని ప్రజాసేవలో పనిచేస్తున్న వివేక్ వెంకటస్వామి కుటుంబం అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ పేద ప్రజల పెన్నిధి వివేక్ వెంకటస్వామి అన్నారు అదేవిధంగా వివేక్ వెంకటస్వామి బాటలోనే తనయుడు యువ నాయకుడు ఎంపీ వంశీకృష్ణ ప్రత్యేక దృష్టి సారించి ఆలయాన్ని అభివృద్ధి పరచే విధంగా చర్యలు చేపడతాడని కోరుకుంటూ మండల అభివృద్ధికి తోడ్పడాలని అన్నారుఈ కార్యక్రమంలో పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్,పల్కల సాగర్ రెడ్డి,లక్ష్మారెడ్డి,మనీష్,శేఖర్,చంద్రయ్య,పవన్,తదితరులు పాల్గొన్నారు.

## విలేఖరిపై రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు...

ఖమ్మం/తల్లాడ నవంబర్ 30 (అక్షరంన్యూస్)

శ్రీమతి నారి విజయలక్ష్మి రోటరీ నగర్ ఖమ్మం డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్, ఐడిఓసి ఆఫీస్, ఖమ్మం అను ఆమె ఈరోజు పోలీస్ స్టేషన్ వచ్చి ఈరోజు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తన కార్యాలయంలో తాను విధులు లను నిర్వహిస్తుండగా వెంకటేశ్వర్లు మరియు అతనితో పాటు మరొక వ్యక్తి వచ్చి తాము ఆదాబ్ ఇండియా మరియు ఎన్6 న్యూస్ పత్రికా విలేకరులమని చెప్పి పర్సనల్గా తనతో మాట్లాడాలి అని చెప్పి తమ పత్రిక నందు యాడ్ ఇవ్వవలసిందిగా కోరి పదివేల రూపాయలను డిమాండ్ చేసినారని దానికి ఆమె అంగీకరించకపోవడంతో ఆమెతో వాగ్వాదానికి దిగి అసభ్యకరంగా ప్రవర్తించి తన విధులకు ఆటంకం కలిగించినారని ఫిర్యాదు రాగా ఆదాబ్ ఇండియా పత్రిక విలేకరి మరియు ఎన్ 6 పత్రిక విలేఖరి ల మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రఘునాథపాలెం ఇన్స్పెక్టర్ మహ్మద్ ఉష్మాన్ షరీఫ్ తెలిపారు.

## విలేఖరిపై రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ లోకేసు నమోదు...

ఖమ్మం/తల్లాడ నవంబర్ 30 (అక్షరంన్యూస్)

శ్రీమతి నారి విజయలక్ష్మి రోటరీ నగర్ ఖమ్మం డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్, ఐడిఓసి ఆఫీస్, ఖమ్మం అను ఆమె ఈరోజు పోలీస్ స్టేషన్ వచ్చి ఈరోజు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తన కార్యాలయంలో తాను విధులు లను నిర్వహిస్తుండగా వెంకటేశ్వర్లు మరియు అతనితో పాటు మరొక వ్యక్తి వచ్చి తాము ఆదాబ్ ఇండియా మరియు ఎన్6 న్యూస్ పత్రికా విలేకరులమని చెప్పి పర్సనల్గా తనతో మాట్లాడాలి అని చెప్పి తమ పత్రిక నందు యాడ్ ఇవ్వవలసిందిగా కోరి పదివేల రూపాయలను డిమాండ్ చేసినారని దానికి ఆమె అంగీకరించకపోవడంతో ఆమెతో వాగ్వాదానికి దిగి అసభ్యకరంగా ప్రవర్తించి తన విధులకు ఆటంకం కలిగించినారని ఫిర్యాదు రాగా ఆదాబ్ ఇండియా పత్రిక విలేకరి మరియు ఎన్ 6 పత్రిక విలేఖరి ల మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రఘునాథపాలెం ఇన్స్పెక్టర్ మహ్మద్ ఉష్మాన్ షరీఫ్ తెలిపారు.

## ఎన్ టి పి సి స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శిగా గణేశ్వర్ జాడే

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి జాయింట్ సెక్రటరీ పదవికి శనివారం జరిగిన ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా గణేశ్వర్ జాడే జాయింట్ సెక్రటరీగా శుభం ఎన్నికయ్యారు. శనివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మహాత్మా గాంధీ స్టేడియంలో రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఈ ఎన్నికల్లో జ్ఞానేశ్వర్ జాడే కు 237 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి ఎన్ కే సోనికి 180 ఓట్లు, జాయింట్ సెక్రెటరీ పదవికి రాకేష్ కిరణ్ కు 163 రాగా శుభం కు 254 ఓట్లు లభించాయి. సాయంత్రం ఓట్ల లెక్కింపు తర్వాత విజయతలను ప్రకటించారు. ఎన్నికల అధికారులుగా శివరాం శ్రీనివాస్ వ్యవహరించారు. ఎన్నికల ఫలితాల అనంతరం గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి రాజేశ్వర్ కృష్ణయ్య రామ్ నారాయణ హర్షం వ్యక్తం చేశారు. రెండు పోస్టుల్లో ఒక పోస్టు కార్మిక వర్గం నుంచి ఒక పోస్ట్ అధికార వర్గం నుంచి గెలుపొందారు.

## నత్తనడకన సాగుతున్న పీవీ స్మృతి వనం పనులు

హామీలకే పరిమితం.. వేధిస్తున్న నిధుల కొరత

బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 30(అక్షరం న్యూస్):

మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు స్మృతి వనం నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ ఆరోపించారు. భీమదేవరపల్లి మండలం వంగరలో నిర్మితమవుతున్న పీవీ స్మృతి వనం పనులను బిజెపి నాయకులతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. గత మూడేళ్లుగా కొనసాగుతున్న పీవీ స్మృతి వనాన్ని నిధుల కొరత వేధిస్తుందన్నారు. నిధులు లేక కాంట్రాక్టర్ పనులు ఆపినట్లు తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మొదలైన పనులు, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన పూర్తి కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. పీవీ నరసింహారావు కాంగ్రెస్ పార్టీ నాయకుడని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పీవీ కి ఇచ్చే గౌరవం ఇదేనా అన్నారు. ఇటీవల కాలంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సందర్శించి, రూ .7 కోట్లు మంజూరు చేసినా, పనులు ముందుకు సాగడం లేదన్నారు. డిసెంబర్ 23న పీవీ వర్ధంతి నిర్వహించనుండగా, ఆలోపు పనులు పూర్తయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.



## రైతు పండగ విజయోత్సవాల్లో



సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం...

తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 30 (అక్షరంన్యూస్)

ప్రజా పాలన విజయోత్సవాల్లో రైతు పండుగ కార్యక్రమంలో భాగంగా తల్లాడ రైతు వేదికలో ఘనంగా నిర్వహించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర వారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు . అనంతరం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రూ 54,280 కోట్లు ,

రూ 2 లక్షల రుణమాఫీ 22,22,067 మంది రైతులకు 18 వేల కోట్ల రుణమాఫీ జరిగిందని, సన్న రకం వడ్లకు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు . అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకి పెట్టుబడికి సహాయం 7626 కోట్ల రూపాయలు అందజేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, బ్లాక్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణ రావు , యూత్ కాంగ్రెస్

అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, రామ అప్పారావు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయికులు బుద్ధిసాగర్,

గంగదేవి పాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, గణేశుల రవి, మారేళ్ళ మల్లికార్జునరావు, తాళ్ల జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో కాల్పుల్లో ఖమ్మం జిల్లా విద్యార్థి మృతి పట్ల ఎంపీ సంతాపం ..

**సాయి తేజ కుటుంబ సభ్యులకు ఫోన్లో పరామర్శ**

**ముఖ్యమంత్రికి లేఖ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో వాకబు చేసిన లోక్ సభ సభ్యులు రఘురాం రెడ్డి**

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 30 (అక్షరంన్యూస్)

ఖమ్మం: అమెరికాలో తుపాకీ తూటాలకు ఖమ్మం

జిల్లా విద్యార్థి బలి అవడం పట్ల ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేటకు చెందిన నూకారపు కోటేశ్వరరావు కుమారుడైన నూకారపు సాయి తేజ.. భారత కాలమాన ప్రకారం శనివారం తెల్లవారుజామున దు%శీ%డగుల కాల్పుల్లో మృతి చెందిన దుర్ఘటన తెలుసుకొని తీవ్ర సంతాపం ప్రకటించారు. నగరంలోని రాపర్తి నగర్ లో నివాసం ఉంటున్న మృతుడి కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ద్వారా ఫోన్లో విద్యార్థి తండ్రి నూకారపు కోటేశ్వర రావు తో ఎంపీ మాట్లాడి.. వివరాలు తెలుసుకున్నారు. ఎంఎస్ చదివేందుకు నాలుగు నెలల కిందటే అమెరికా వెళ్లాడని.. ఇప్పుడు ఇంతటి ఘోరం జరిగిందని అతను కన్నీరు మున్నీరవగా.. ధైర్యంగా ఉండాలంటూ ఎంపీ ఓదార్చారు. మృతుడి కుటుంబ సభ్యులందరికీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అమెరికాలో ఉన్న సాయి తేజ మృతదేహాన్ని మన దేశానికి త్వరగా రప్పించేందుకు.. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని లోక్ సభ సభ్యులు రఘురా%శీ% రెడ్డి అభయమిచ్చారు. అలాగే విదేశీ మంత్రిత్వ శాఖతో కూడా మాట్లాడినట్లు ఎంపీ తెలిపారు.

## పెద్ద మునగాల సర్పంచ్ ఎన్నికల మాన్ ఫెస్తో..

గ్రామ అభివృద్ధి చేయంగా పనిచేస్తా..

మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్

ఖమ్మం/ వైరా నవంబర్ 30 (అక్షరంన్యూస్)

గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. పెద్ద మునగాల సర్పంచ్ ఎన్నికల మాన్ ఫెస్తో ...1.మన పంచాయతీ లో ఆడబిడ్డ పుడితే 5000 రూపాయలు అందజేస్తాం ...2..గ్రంధాలయం ఏర్పాటు ... 3.గ్రామ పంచాయతీ లో వున్న అన్ని సీసీ రోడ్స్ కు కొత్త డ్రైనేజీ లు ..4.మంచి నీటి ఇబ్బంది లేకుండా రెండు %ఙ్వతీ% టాంక్ లకు బోర్ ల నుంచి డైరెక్ట్ మోటార్స్ ఏర్పాటు..5. ఊరు మొత్తం %శ్రీవ౦% లైట్స్ ఏర్పాటు ...6. గ్రామంలో అన్ని సెంటర్స్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు ...7. చనిపోయిన వారిని వైకుంఠ ధామం వరకు తీసుకు పోవడానికి అంతిమ రథం వాహనం ఏర్పాటు.. ఇవి కాకుండా ప్రతి ఒక్కరకి ప్రభుత్వం నుంచి వచ్చే సక్షేమా పడకాలు అందేలా చేయడం ....రాష్టం లో వుత్రమ పంచాయతి గా తీర్చిదిద్దడం. మీ మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ తెలిపారు.

## అందులోకి నా భార్యను లాగొద్దు

**మీడియాకు రాజ్‌కుంద్రా విజ్ఞప్తి**

బాలీవుడ్ నటి శిల్పా శెట్టి భర్త, వ్యాపారవేత్త రాజ్ కుంద్రా నివాసాల్లో ఈడీ అధికారులు శుక్రవారం సోదాలు చేపట్టినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సోదాల వార్తలపై రాజ్ కుంద్రా స్పందించారు. కేసుకు సంబంధించి విచారణ జరుగుతోందని.. అందుకు తాను పూర్తిగా సహకరిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇదే సమయంలో మీడియాకు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. సంబంధం లేని విషయాల్లో తన భార్య శిల్పా శెట్టి పేరును పదేపదే వాడటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు.

'ఎంతటి సంచలనాత్మకమైనా కేసుల్లో అయినా.. అంతిమ విజయం న్యాయానిదే. నాలుగేళ్లుగా ఈ కేసు విచారణ సాగుతోంది. దర్యాప్తునకు నేను పూర్తిగా సహకరిస్తున్నాను. సంబంధంలేని అంశాల్లోకి నా భార్య పేరును లాగుతున్నారు. ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. మీడియాకు ఇదే నా విజ్ఞప్తి.. మా వ్యక్తిగత గోప్యతను గౌరవించండి' అంటూ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. మరోవైపు ఈ కేసు అంశంలో శిల్పా శెట్టిని లాగడంపై ఆమె తరపు లాయర్ కూడా స్పందించారు. శిల్పాకు ఈ కేసుతో ఎలాంటి సంబంధం లేదని, ఆమెకు అగౌరవపరిచే విధంగా ఫొటోలు, వీడియోలు ఉపయోగించకూడదని మీడియాకు హెచ్చరించారు. ఔత్సాహిక నటీనటులతో అశ్లీల చిత్రాలు తీయించి.. వాటిని విదేశీ యాప్‌ల్లో అప్‌లోడ్ చేసిన కేసులో రాజ్ కుంద్రాను 2021 జూన్‌లో ముంబై క్రైం బ్రాంచ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తలిసిందే.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609